ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు..

లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి పండుగ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా

వుదయం ప్రతినిధి



భువనగిరి పట్టణంలోని 22, 28, 15, 16వ వార్డుల్లో నిర్వహించిన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాల ఇళ్లకు వెళ్లి వారితో కలిసి దీపావళి పండుగ సంబరాలను జరుపుకున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఎన్నో నిరుపేద కుటుంబాల జీవితాల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఏళ్ల తరబడి సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లలో, గుడిసెల్లో నివసిస్తూ ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు సొంత ఇంటి భరోసా కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని ఒక కుటుంబానికి ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు మాత్రమే కాదు.. ఆ కుటుంబ ఆత్మగౌరవానికి, భద్రతకు, భవిష్యత్తుకు పునాది అని ఎమ్మెల్యే గారు తెలిపారు.. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రత్యేక ప్రాధాన్యత నిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల నిర్మాణాలను చేపడుతోంది. ఇప్పటికే 2.25 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించగా భువనగిరి పట్టణంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాల మధ్యకు వెళ్లిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు వారి సంతోషంలో భాగస్వాములయ్యారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి, దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. సొంతింటి కల నెరవేరిన ఆనందంలో ఉన్న లబ్ధిదారులతో కలిసి పండుగను జరుపుకోవడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి–రవికుమార్, జిల్లా గ్రంథాలయం చైర్మన్ అవేస్ చిస్తి, మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ పోతంశెట్టి మంజుల–వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, స్థానిక కౌన్సిలర్లు జాలిగం విగ్నేష్,సుదగాని సరిత, నజియా రెహ్మాన్, మాజీ కో అప్షన్ సభ్యులు md తాజుద్దీన్, కో అప్షన్ సభ్యులు బదుగు శంకర్,ఇతర నాయకులు అధికారులు పాల్గొన్నారు..

జిల్లా రిజిస్ట్రార్ ఆదేశాలు బేఖాతరా?

- **ప్రైవేటు వ్యక్తులే కీలకమా?**
- **జిల్లా రిజిస్ట్రార్ స్పందించినా.. సబ్‌రిజిస్ట్రార్ మౌనమే!**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ వ్యవహారాలు వివాదాస్పదంగా మారుతున్నాయన్న ఆరోపణలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ముఖ్యంగా మధ్యవర్తుల ప్రమేయం, పార్టిషన్ రిజిస్ట్రేషన్ల పేరిట జరుగుతున్నట్లు చెబుతున్న వసూళ్లు, కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తుల స్వేచ్ఛాయుత రాకపోకలు అనేక ప్రశ్నలకు తావిస్తున్నాయి. 1/70 యాక్ట్ కింద జరిగే పార్టిషన్ రిజిస్ట్రేషన్ల పేరిట లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారంటూ ప్రజల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వసూళ్ల వెనుక ఎవరున్నారు? సేకరించిన సొమ్ము ఎవరికి చేరుతోంది? మధ్యవర్తుల వెనుక సంబంధిత అధికారుల పాత్ర ఏమైనా ఉందా? అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

జిల్లా రిజిస్ట్రార్ ఆదేశాలకూ స్పందన కరువే!

కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో మధ్యవర్తుల ప్రమేయం, రిజిస్ట్రేషన్ వ్యవహారాల నిర్వహణపై గతంలో వుదయం దినపత్రిక ప్రచురించిన కథనం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ కథనంపై స్పందించిన జిల్లా రిజిస్ట్రార్ రవీందర్ రావు సంబంధిత సబ్‌రిజిస్ట్రార్ అప్పారావు ను వివరణ కోరినట్లు వెల్లడించారు. అయితే ఇప్పటివరకు ఆ వివరణ తనకు అందలేదని తెలిపారు. కార్యాలయంలో మధ్యవర్తుల ద్వారా పనులు జరుగుతున్నాయన్న ఆరోపణలపై సంబంధిత అధికారితో మరోసారి మాట్లాడి వివరాలు తెలుసుకుంటానని పేర్కొన్నారు. జిల్లా స్థాయి అధికారి వివరణ కోరినా సమాధానం అందకపోవడం, ఇదే సమయంలో ఆరోపణలు కొనసాగుతుండటంపై ప్రజల్లో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

1/70 యాక్ట్ రిజిస్ట్రేషన్ల పేరిట లక్షల వసూళ్లా?

కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో 1/70 యాక్ట్ కింద జరిగే పార్టిషన్ రిజిస్ట్రేషన్లతో పాటు ఇతర రిజిస్ట్రేషన్ వ్యవహారాల్లోనూ మధ్యవర్తుల ప్రమేయంతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన రుసుములకు అదనంగా ఇతర మొత్తాలు ఎందుకు చెల్లించాల్సి వస్తోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో వసూలవుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మొత్తాలు కేవలం మధ్యవర్తుల వద్దే ఉంటున్నాయా? లేక సంబంధిత అధికారులకు కూడా చేరుతున్నాయా? అన్నది సమగ్ర విచారణలో తేలాల్సి ఉంది.

అధికారుల డ్రైవర్ల ద్వారా నగదు చేరుతోందా?



మరోవైపు వసూళ్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న నగదు ఎవరికి, ఏ మార్గంలో చేరుతోందన్న అంశంపైనా ప్రజల్లో చర్చ జరుగుతోంది. మధ్యవర్తుల నుంచి సంబంధిత అధికారులకు నేరుగా నగదు చేరుతోందా? అధికారుల డ్రైవర్ల ద్వారా పంపిణీ జరుగుతోందా? లేక ఇతర మార్గాల్లో నగదు చేతులు మారుతోందా? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. వాస్తవాలను వెలికితీసేందుకు ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది.

సిబ్బంది క్యాబిన్లలోకి ప్రైవేటు వ్యక్తుల ప్రవేశం!

కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సిబ్బంది విధులు నిర్వహించే క్యాబిన్లలోకి ప్రైవేటు వ్యక్తులు నేరుగా వెళ్లడం, అక్కడే అధికారులతో మాట్లాడటం కనిపిస్తోందన్న అంశం కూడా చర్చకు దారితీస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాల్సి ఉండగా, ప్రైవేటు వ్యక్తుల ప్రమేయం ఏ మేరకు ఉందన్నది ప్రశ్నార్థకంగా మారింది. కార్యాలయంలోకి వచ్చే ప్రైవేటు వ్యక్తుల వివరాలు, వారి పాత్ర, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వారి ప్రమేయంపై ఉన్నతాధికారులు పరిశీలన జరపాల్సిన అవసరం ఉంది.



ఏసీబీ నిఘా అవసరమంటున్న ప్రజలు!

కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో మధ్యవర్తుల ప్రమేయం, 1/70 యాక్ట్ కింద పార్టిషన్ రిజిస్ట్రేషన్లు, ఇతర రిజిస్ట్రేషన్ల పేరిట జరుగుతున్నాయన్న వసూళ్ల ఆరోపణలపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. రిజిస్ట్రేషన్లకు సంబంధించిన ప్రభుత్వ రుసుములు, అదనపు చెల్లింపుల ఆరోపణలు, నగదు లావాదేవీలు, మధ్యవర్తుల వ్యవహారాలపై సమగ్ర విచారణ జరపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అవసరమైతే అవినీతి నిరోధక శాఖ అధికారులు సైతం నిఘా పెట్టి వాస్తవాలను వెలికితీయాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

విచారణ ఎప్పుడు? చర్యలు ఎప్పుడు?

జిల్లా రిజిస్ట్రార్ దృష్టికి గతంలోనే ఈ వ్యవహారం చేరినప్పటికీ, ఇప్పటివరకు సంబంధిత అధికారి వివరణ అందకపోవడం, కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో మధ్యవర్తుల ప్రమేయంపై ఆరోపణలు కొనసాగుతుండటం పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. పార్టిషన్ రిజిస్ట్రేషన్ల పేరిట ఆరోపణలు ఎదుర్కొంటున్న వసూళ్ల వెనుక అసలు వ్యక్తులెవరు? నగదు ఎవరికి చేరుతోంది? కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తుల ప్రమేయానికి బాధ్యులెవరు? జిల్లా ఉన్నతాధికారులు ఎప్పుడు స్పందిస్తారు? ఏసీబీ విచారణకు ఆదేశిస్తారా? అన్నది ఇప్పుడు ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

కుల ధ్రువీకరణ పత్రాలు లేక ఆదివాసీ యువత చదువులకు దూరం

చర్ల, నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)



మూల ఆదివాసుల సామాజిక గుర్తింపు, కుల ధ్రువీకరణ పత్రాలు, పోడు భూముల పట్టాల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లోక్ రక్షక్ పార్టీ వ్యవస్థాపకులు కొండా చరణ్ డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి మూల ఆదివాసీ కుటుంబానికి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంతో పాటు, సాగులో ఉన్న భూములకు అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో వలస ఆదివాసీలుగా పేర్కొంటున్న మూల ఆదివాసీ గ్రామాలను లోక్ రక్షక్ పార్టీ నాయకత్వం సందర్శించి, అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. అనంతరం కొండా చరణ్ మాట్లాడుతూ దశాబ్దాలుగా అడవినే జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్న గొత్తి కోయల సామాజిక గుర్తింపు, భూమి హక్కులు నేటికీ ప్రశ్నార్థకంగా ఉండటం ఆందోళనకరమన్నారు. అలాగే 2006 అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి అర్హులైన ప్రతి ఆదివాసీ కుటుంబానికి సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు. అటవీ అధికారులు ఆదివాసులపై చేస్తున్న దౌర్జన్యాలు, భౌతిక దాడులు, వేధింపులను తక్షణమే నిలిపివేయాలని, అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రెవెన్యూయేతర ఆదివాసీ గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించి, ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందించాలని, గ్రామాల్లో నాణ్యమైన విద్య, వైద్యం, అంగన్‌వాడీ సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

మూల ఆదివాసుల సమస్యలు రాజకీయ ఎజెండాగా మారినప్పుడే శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొంటూ స్థానిక ఎమ్మెల్యే ఇప్పటికైనా మౌనం వీడి గొత్తి కోయల సామాజిక గుర్తింపు, కుల ధ్రువీకరణ పత్రాలు, పోడు భూముల పట్టాల సమస్యలపై తెలంగాణ శాసనసభలో గళమెత్తాలని డిమాండ్ చేశారు. అటవీ అధికారుల వేధింపులు, అక్రమ కేసుల అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల ఓట్లతో ఎన్నికైన ప్రజాప్రతినిధిగా ఆదివాసుల సమస్యలపై ఎమ్మెల్యే తన బాధ్యతను నిర్వర్తించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలకే పరిమితం కాకుండా అసెంబ్లీలో చర్చించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. మూల ఆదివాసుల హక్కులు, ఆత్మగౌరవం, విద్య, భూమి, సామాజిక గుర్తింపు కోసం లోక్ రక్షక్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని కొండా చరణ్, పద్దం నంద స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎల్ఆర్‌పీ అగ్ర నాయకులు కొండా ప్రమోద్, పార్టీ చర్ల మండల అధ్యక్షుడు ఎస్.కె. జహురుద్దీన్ భాష, ఆదివాసీ రక్షణ సంఘం నాయకులు జయరాం, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణ గ్రామీణ అభివృద్ధి శాఖ లో పనిచేస్తున్న ఫిక్స్డ్ టెన్యూర్ ఉద్యోగులకు దీపావళి కానుక

ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర కంప్యూటర్ కమ్ అకౌంట్ అసిస్టెంట్స్ ఉద్యోగులు సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు టి.జీ.ఆర్.డి. జేఏసీ సలహా దారులు యం.డి. జలీల్ ఖాన్

సత్తుపల్లి నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)



తెలంగాణ గ్రామీణాభివృద్ధి శాఖలోని ఉపాధి హామీ పథకంలో గత 20 సంవత్సరాల నుండి పని చేస్తు తెలంగాణ గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజల కొరకు కరోనా వచ్చిన , కరువు వచ్చిన, వలసలు నివారిస్తూ నిరంతరం పేద ప్రజలకు తమ సేవలు అందిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగ పడే వివిధ రకాల పనులు , గ్రామాల్లో నీటి కుంటలు, చెరువులను, కాలువలను , చెక్ డ్యాం లు, ఇంకుడు గుంతలు,మరుగు దొడ్లు, అంగన్వాడి , గ్రామ సమాఖ్య , గ్రామ పంచాయతీ భవనాలు మొదలగు అభివృద్ధి పనులు చేపిస్తున్న క్షేత్ర స్థాయి 3420 మంది ఫిక్స్డ్ టెన్యూర్ ఉద్యోగుల సేవలు గుర్తించి 2009 లో ఇచ్చిన అలవెన్సులను 17 సంవత్సరాల తరువాత ట్రావెలింగ్ అలవెన్సులు మరియు స్పెషల్ అలవెన్స్ లు రూ.1500 పెంచి దీపావళి కానుకగా నవంబర్ నెల నుండి అమలు చేస్తూ ఉత్వరులు జారీ చేసిన సందర్భంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దానసరి సీతక్క కు , శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, కమిషనర్ దివ్య దేవరాజన్ మరియు మెంబర్ సెక్రటరీ మోరా శ్రీనివాస రావు కు టి.జీ.ఆర్.డి. జేఏసీ నాయకులు యం.డి.జలీల్ ఖాన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

12న నల్గొండకు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు.. గిరిజన సంక్షేమ పథకాలపై సమీక్ష

నల్గొండ, వుదయం ప్రతినిధి

జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు శ్రీ జాతోతు హుస్సేన్ ఈ నెల 12న నల్గొండ జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ఆయనతో పాటు కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ అమిత్ నిర్మల్, డైరెక్టర్ డాక్టర్ పి. కళ్యాణ్ రెడ్డి, కన్సల్టెంట్ ఎం. కిరణ్ కుమార్ కూడా జిల్లాకు రానున్నట్లు వెల్లడించారు. ఈ నెల 12న ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరి నల్గొండకు చేరుకోనున్న కమిషన్ బృందం, తొలుత షెడ్యూల్డ్ తెగల గ్రామాలను సందర్శించనుంది. అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై, జిల్లాలో షెడ్యూల్డ్ తెగల ప్రజల కోసం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించనున్నారు.

అదేవిధంగా స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో షె డ్యూల్డ్ తెగల ప్రజల నుంచి జాతీయ ఎస్టీ కమి షన్ సభ్యులు విజ్ఞాపనలు స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కమిషన్ సభ్యులు అదే రోజు రాత్రి నల్గొండలో బస చేసి, మరుసటి రోజు (13వ తేదీ) సూర్యాపేట జిల్లాకు వెళ్లనున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు.



ఎంపీ వద్దిరాజు క్యాంప్ కార్యాలయంలో ఎల్ఓసి అందజేత

ఖమ్మం వుదయం బ్యూరో నవంబర్, 10:

ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సిఫారసు మేరకు వెన్ను సంబంధిత సమస్యతో బాధ పడుతున్న బాధితురాలికి ఆపరేషన్ కు నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 2 లక్షల విలువైన ఎల్ఓసి లేఖను సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన టి.విజయ గత కొంతకాలంగావెన్ను నొప్పి సమస్యతో బాధపడుతోంది. నిమ్స్ ఆస్పత్రిలో వైద్యం కొరకు సంప్రదించగా శస్త్ర చికిత్స చేయాలని ఆమెకు వైద్యులు సూచించారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె ప్రభుత్వ సహాయం కోసం ఎంపీ వద్దిరాజు రవిచంద్రను సంప్రదించగా ఆయన ప్రభుత్వానికి చేసిన సిఫారసు మేరకు రూ.2 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వం నుంచి మంజూరైన లేఖను ఎంపీ వ్యక్తిగత సహాయకుడు సయ్యద్ ఇస్మాయిల్ బాధితురాలికి అందజేశారు.

ఏఐకేఎస్ రైతు జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

చారిత్రాత్మక నల్గొండ వేదికగా మహాసభలు

ఏఐకేఎస్ జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో

తెలంగాణా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్



ఖమ్మం వుదయం బ్యూరో , నవంబర్ 09:-

తెలంగాణ సాయుధ పోరాట పురిటిగడ్డ నల్లగొండ పట్టణ వేదికగా ప్రతిష్టాత్మకంగా జరగనున్న అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభలను, నవంబర్ 15వ తేదీన భారీ ఎత్తున నిర్వహించ తలపెట్టిన భారీ రైతు బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ పిలుపునిచ్చారు. నవంబర్ 15, 16, 17, 18 తేదీలలో నల్లగొండ జిల్లాలో నిర్వహించనున్న రైతు సంఘం జాతీయ మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను సోమవారం ఖమ్మం సుందరయ్య భవనంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వర రావు, సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబులతో కలిసి అయన ఘనంగా జాతీయ సభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభాలు, కార్పొరేట్ శక్తుల దోపిడీ విధానాలు, కేంద్ర ప్రభుత్వ ప్రజా, రైతు వ్యతిరేక విధానాలపై భవిష్యత్ కార్యాచరణను రూపొందించే దిశగా ఈ మహాసభలు చారిత్రాత్మక వేదిక కానున్నాయని ఆయన స్పష్టం చేశారు.

నల్లగొండ గడ్డకు ఉన్న చారిత్రాత్మక పోరాట వారసత్వాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పురిటిగడ్డ అయిన నల్లగొండలో ఆనాడు "దున్నేవాడికి భూమి కావాలి, వెట్టిచాకిరి రద్దు కావాలి" అని ఇచ్చిన నినాదం ఎంతటి చైతన్యాన్ని తెచ్చిందో, నేడు అదే స్ఫూర్తితో "కార్పొరేట్ల దోపిడీ నశించాలి, రైతాంగాన్ని, వ్యవసాయం కాపాడబడాలి" అనే బలమైన నినాదంతో ఈ మహాసభలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. నవంబర్ 15 నుంచి 18వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ మహాసభల్లో దేశవ్యాప్తంగా విదేశీ వాణిజ్య ఒప్పందాలను వ్యతిరేకించే అంశంపై సుదీర్ఘంగా చర్చించి, భవిష్యత్ ఉద్యమ కార్యచరణను రూపొందిస్తామని వెల్లడించారు.

ఈ మహాసభల ప్రారంభ సూచికగా నవంబర్ 15వ తేదీన నల్లగొండ పట్టణంలో లక్ష మంది రైతాంగంతో తలపెట్టిన భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రంలోని సమస్త రైతాంగం, కర్షకులు, వ్యవసాయ కూలీలు, ప్రజా సంఘాలు, రైతు శ్రేయోభిలాసులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు యం. సుబ్బారావు, కళ్యాణ వెంకటేశ్వరరావు, తుమ్మ విష్ణువర్ధన్, వాసిరెడ్డి ప్రసాద్, ఎస్.కె. మీరా, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, పడగల నాగేశ్వరరావు, నామ లక్ష్మి నారాయణ, రెడపంగి ప్రకాష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు, వెంకయ్య తదితరులు. పాల్గొన్నారు

చందూరులో అంబరాన్నంటిన సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

చండూరు,నవంబర్ 9 వుదయం ప్రతినిధి:




తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని చండూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఆదివారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేస్తూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతుభరోసా పథకాన్ని ప్రకటించడంపై నాయకులు హర్షం వ్యక్తం చేశారు.రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనివ్వడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరిన్ని సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బురకల భిక్షమయ్య గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు గండు వెంకట్‌గౌడ్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గండూరి నరసింహ ముదిరాజ్, మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు సయ్యద్ జావిద్, మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇరిగి శంకర్, బొమ్మకంటి సత్యనారాయణ ముదిరాజ్, రాపోలు వెంకటేశం, కారింగు మల్లికార్జున ముదిరాజ్, బుచ్చాల ప్రవీణ్ గౌడ్, పుల్లెంల మాజీ ఉపసర్పంచ్ ఇరిగి బుచ్చయ్య, కొయ్యగూర శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయానికి రూ.11,116 విరాళం

కార్తీక మాసంలో జీవితకాల పోషకులుగా భరత్ బాబు

మునగాల, నవంబర్ 9 (వుదయం):



కార్తీక మాస పర్వదినాన్ని పురస్కరించుకొని మేళ్లచెరువు మండలంలో స్వయంభువుగా వెలసిన 55 అడుగుల శ్రీ స్వయంభ పంచముఖి ఆంజనేయ స్వామి దేవస్థానానికి మునగాల మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు వక్కంతుల భరత్ బాబు రూ.11,116 విరాళంగా అందజేశారు. ఆలయ జీవితకాల పోషకులుగా సోమవారం దేవస్థాన చైర్మన్ శెట్టి రాజ్ కుమార్‌కు చెక్కును అందించారు. భరత్ బాబు అందించిన విరాళం ఆలయంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమాలతో పాటు దేవస్థాన అభివృద్ధి పనులకు వినియోగించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శెట్టి రాజ్ కుమార్ భరత్ బాబు కుటుంబ సభ్యుల గోత్రనామాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి సుదర్శనం మోహన కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.



కల్లూరుగూడెంలో మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమం

సత్తుపల్లి నవంబర్ 9 (వుదయం ప్రతినిధి)

ఖమ్మం జిల్లా వేంసూరు మండలం కల్లూరు గూడెం గ్రామంలో మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమంలో భాగంగాచిలక నరసింహారావు ఇంటి దగ్గర గ్రామపంచాయతీ సర్పంచి వసంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది గ్రామంలో రేవంత్ రెడ్డి గారి బర్త్ డే సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు.

మైనారిటీ విద్యార్థులకు శుభవార్త.. పోటీ పరీక్షలకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

నల్గొండ, వుదయం ప్రతినిధి

తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ & కెరీర్ కౌన్సెలింగ్ సెంటర్, హైదరాబాద్ ఆధ్వర్యంలో మైనారిటీ విద్యార్థులు, నిరుద్యోగ యువతకు వివిధ పోటీ పరీక్షల సన్నద్ధతu కోసం ఉచిత స్టడీ మెటీరియల్ అందించనున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి టి. విజేందర్ రెడ్డి తెలిపారు. TGPRB పోలీస్ కానిస్టేబుల్, సబ్ ఇన్‌స్పెక్టర్ (SI), TGPSC గ్రూప్–I, II, III, IV పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అర్హులైన మైనారిటీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు అవసరమైన ధ్రువపత్రాలతో ఈ నెల 12–11–2026 లోపు తమ దరఖాస్తులను నల్గొండలోని మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. మైనారిటీ యువతకు పోటీ పరీక్షల సన్నద్ధతలో ఈ ఉచిత స్టడీ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి ఆకాంక్షించారు.

సింగరేణి జేవీఆర్ ఓసి-2కు ఫైవ్ స్టార్ రేటింగ్ గుర్తింపు ఘనంగా విజయోత్సవ సంబరాలు



సత్తుపల్లి నవంబర్ 9 (ఉదయం ప్రతినిధి)

సత్తుపల్లి జేవీఆర్ ఓసి–2 (JVR OC–II) బొగ్గు గనికి కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ద్వారా ప్రతిష్ఠాత్మకమైన ఫైవ్ స్టార్ రేటింగ్ గుర్తింపు (అవార్డు) లభించిన సందర్భంగా సత్తుపల్లి ఏరియాలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో జేవీఆర్ ఓసి–2 అధికారులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు మరియు డీఎల్ఆర్ కార్మికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈ విజయానికి కృషి చేసిన అధికారులకు, ఉద్యోగులకు మరియు కార్మికులకు అభినందనలు తెలియజేశారు. సమష్టి కృషి, అంకితభావం, సమన్వయంతో సాధించిన ఈ విజయం సంస్థకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారందరూ ఆనందోత్సాహాల మధ్య విజయోత్సవాలను జరుపుకున్నారు.

వేంసూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కోడిపందేలపై పోలీసుల దాడి



8 మంది అరెస్ట్, 13 మోటార్ సైకిళ్లు, 3 కోడిపుంజులు, నగదు మరియు సెల్‌ఫోన్లు స్వాధీనం

సత్తుపల్లి నవంబర్ 9 (వుదయం ప్రతినిధి)

వేంసూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని చౌడవరం గ్రామ తండా సమీపంలో రోడ్డు పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో కొంతమంది వ్యక్తులు డబ్బులు పందెంగా పెట్టి కోడిపందేలు నిర్వహిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు, వేంసూరు పోలీసుల బృందం దాడి నిర్వహించారని సిఐ సర్వయ్య తెలిపారు. ఈ దాడిలో కోడిపందేలు నిర్వహిస్తూ డబ్బులు పందెంగా పెడుతున్న 8 మంది వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. పోలీసులను గమనించిన మరికొంతమంది వ్యక్తులు తమ మోటార్ సైకిళ్లను అక్కడే వదిలి పెట్టి పరారయ్యారు.

పట్టుబడిన 8 మంది వివరాలు:

1.చిట్టిమాది సత్యంబాబు – వేంసూరు.

2.సింగిశాల వెంకటేశ్వరరావు – చౌడవరం.

3.భీమిరెడ్డి వంశీ – మర్లపాడు.

4.దార్ల వెంకటేశ్వరరావు – రేజర్ల, సత్తుపల్లి మండలం.

5.మూకర శ్రీనివాసరావు – చంద్రుపట్ల, NTR జిల్లా.

6.బాణం రాజుబాబు – సింగరేణి క్వార్టర్స్, సత్తుపల్లి.

7.దానె శంకర్ – మర్లపాడు.

8.షేక్ షాజిద్ – వేంసూరు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న వస్తువులు: 1.కోడిపుంజులు – 3.

2.పందెం నగదు – రూ.3,100/-.

3.వివిధ కంపెనీలకు చెందిన మోటార్ సైకిళ్లు – 13.

పట్టుబడిన 8 మంది వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న వస్తువులతో సహా వేంసూరు పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారిపై చట్టప్రకారం తదుపరి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.



సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

సత్తుపల్లి నవంబర్ 9 (వుదయం ప్రతినిధి)

సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశాలతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుక వేంసూరు మండల కార్యాలయం ఎదురుగా ఘనంగా నిర్వహించబడ్డాయి ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల సోమిరెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర చంద్రశేఖర్ రెడ్డి వేంసూరు సర్పంచ్ల యండి పక్రృద్దిన్ సర్పంచులు గడపర్తి శ్రీనివాస్ రావు కనమాల ఆంధ్రయ్య వెంకటరామిరెడ్డి రైతు బంధు మాజీ అధ్యక్షుడు వెల్ది జగన్మోహనరావు జిల్లా కార్యదర్శి యర్రా సత్యనారాయణ వైస్ సర్పంచులు రాఘవరెడ్డి కొండలు కిషోర్ మాజీ సర్పంచులు మేడా వెంకటేశ్వరరావు గరికపాటి శ్రీనివాసరావు హేమ లతా బుచ్చాలు మండల నాయకులు ఒగ్గు కరుణాకర్ రెడ్డి వంట్లా చంటి అక్బర్ లాజర్ నరసింహ స్వామి బండి శ్రీనివాసరెడ్డి బాబుజ్జి నాగయ్య జగన్మోహన్ రెడ్డి కేశవరావు ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

17,451 మంది ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

- **28 రోజులుగా ఎదురుచూపులేనా ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సహనాన్ని పరీక్షించొద్దు**
- **ప్రభుత్వం స్పందించకపోతే మరో తెలంగాణ ఉద్యమానికి సిద్ధం**
- **డా. చినుకని శివ ప్రసాద్**

నల్గొండ జిల్లా నవంబర్ 9 వుదయం ప్రతినిధి



నల్లగొండ పట్టణ కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు జాతీయ ఆరోగ్య మిషన్ (NHM) ఉద్యోగుల రెగ్యులరైజేషన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ హోమియోపతిక్ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డా. చినుకని శివ ప్రసాద్ డిమాండ్ చేశారు. 28 రోజులుగా ఉద్యోగులు నిరవధిక ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 17,451 మంది ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరో తెలంగాణ ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. అవసరమైతే 17,451 మంది ఉద్యోగులతో కలిసి అసెంబ్లీ ఎదుట నిరవధిక నిరాహార దీక్ష చేపట్టేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. నల్లగొండ కలెక్టరేట్ ఎదుట ఎన్‌హెచ్‌ఎం జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆందోళనకు డా. శివ ప్రసాద్ సంఘీభావం తెలిపారు. ప్రజారోగ్య వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సేవలను ప్రభుత్వం గుర్తించాలని, వారి కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రెగ్యులరైజేషన్‌పై తక్షణమే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల న్యాయమైన పోరాటానికి తెలంగాణ హోమియోపతిక్ డాక్టర్స్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎంకు చెందిన అన్ని కేడర్ల ఉద్యోగులు పాల్గొన్నారు.

పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం

ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం, 9/11/26 వుదయం ప్రతినిధి:

భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్, ఏఎస్ఆర్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ది పొందిన శ్రీమతి కళ్యాణి గారి నివాసంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన "మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి" కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కల సాకారమవుతున్న నేపథ్యంలో, లబ్ధిదారుల ఇళ్లలో దీపావళి పండుగను నిర్వహించాలనే ప్రభుత్వ సంకల్పంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారు కళ్యాణి గారి కుటుంబ సభ్యులతో కలిసి నూతన గృహంలో దీపాలు వెలిగించి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేద కుటుంబంలో కొత్త ఆశలను చిగురింపజేయాలని, ప్రతి మహిళ ముఖంలో చిరునవ్వులు విరబూయించాలని, ప్రతి ఇంటా సంతోషాల దీపావళి వెలగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల సంక్షేమం, పేదల అభ్యున్నతి, మహిళల సాధికారత, అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తమకు సొంత గృహం కల్పించిన సందర్భంగా లబ్ధిదారు కళ్యాణి గారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారిని ఆత్మీయంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే గారు కూడా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబ సభ్యులను శాలువాలతో సత్కరించి వారి కుటుంబాలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ పూనెం కృష్ణ గారు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో రూ.64.63 కోట్ల ధాన్యం మాయం

- సీఎంఆర్ అక్రమాలపై శ్వేతపత్రం ఏదీ?
- ముగ్గురు మంత్రులు ఎందుకు మౌనంగా ఉన్నారు?
- తుఫాను బాధితులకు ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలి
- భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



ఖమ్మం, వుదయం బ్యూరో నవంబర్ 09

ఖమ్మం జిల్లాలో గత సీజన్ల నుంచి రైస్ మిల్లులకు కేటాయించిన ధాన్యం, ప్రభుత్వం తిరిగి పొందాల్సిన బియ్యం అప్పగింతలో భారీ ఎత్తున అక్రమాలు జరిగాయని, సుమారు రూ.64.63 కోట్ల విలువైన ధాన్యం లెక్కల్లో వ్యత్యాసాలు ఉన్నట్లు వస్తున్న ఆరోపణలపై తక్షణమే సమగ్ర విచారణ జరపాలని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. మిల్లర్లు, కొందరు అధికారుల కుమ్మక్కుతోనే ఈ కుంభకోణం జరిగిందని ఆయన మండిపడ్డారు. రైతాంగం ఎదుర్కొంటున్న ఈ ప్రధాన సమస్యలతో పాటు తుఫాను నష్టపరిహారం తదితర డిమాండ్లపై సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆయన జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. 2026లో తనిఖీలు నిర్వహించిన 14 రైస్ మిల్లుల్లో భారీ స్థాయిలో నిల్వల వ్యత్యాసాలు వెలుగుచూడటం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి 2022–23 నుంచి 2026–27 వరకు జిల్లాలోని అన్ని సీఎంఆర్ రైస్ మిల్లులకు కేటాయించిన ధాన్యం, తిరిగి పొందిన బియ్యం, మిగిలిన బకాయిలు తదితర వివరాలతో సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయాలని పట్టుబట్టారు. ఆరు మిల్లుల యజమానులపై క్రిమినల్ కేసులు నమోదైనట్లు వస్తున్న సమాచారంపై స్పష్టతనిస్తూ, ఆ మిల్లుల పేర్లు, యజమానుల వివరాలు, కేసుల ప్రస్తుత స్థితిని బహిర్గతం చేయాలని కోరారు. అదేవిధంగా, 11 మిల్లుల నుంచి ఇప్పటివరకు ఎంత వసూలు చేశారు, ఇంకా ఎంత బకాయి ఉందనే వివరాలను ప్రజల ముందు ఉంచాలన్నారు. బకాయి పడ్డ మిల్లర్ల ఆస్తులను చట్టప్రకారం జప్తు చేసి వేలం వేయాలని, విచారణ పూర్తయ్యే వరకు స్టాక్ రిజిస్టర్లు, రవాణా పత్రాలు భద్రపరచాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి మిల్లర్లకు సహకరించిన అధికారుల పాత్రపైనా స్వతంత్ర విచారణ జరిపి, వారిని సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు.

జిల్లాలోని పలు రైస్ మిల్లుల వ్యవహారంపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అక్టోబర్ 14న శ్రీరామ మోడ్రన్ రైస్ మిల్లులో నిర్వహించిన తనిఖీల్లో నమోదైన ధాన్యం నిల్వలకు, వాస్తవంగా ఉన్న నిల్వలకు మధ్య ఏకంగా 313.320 మెట్రిక్ టన్నుల వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారని, దీనికి బాధ్యులైన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో వెల్లడించాలన్నారు. నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురంలోని శ్రీ అరుణాచల రైస్ మిల్లులో గుర్తించిన నిల్వల వ్యత్యాసాలపై పూర్తి విచారణ జరపాలని కోరారు. కొనిజర్ల మండలం లాలాపురంలోని ఏఎస్ఏఆర్ రైస్ ప్రొడక్ట్స్ కు సంబంధించి రూ.81.60 కోట్ల బకాయిలు, జరిమానాలపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలను, అలాగే మంగళగూడెంలోని శ్రీ సత్యనారాయణ సిల్క్ అండ్ సార్ టెక్స్ మిల్లు నుంచి రావలసిన సుమారు రూ.13.8 కోట్ల బకాయిలకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం ప్రజలకు తెలియజేయాలన్నారు. జిల్లాలోని అన్ని మిల్లులపై ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి విచారణ నివేదికను మీడియాకు అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు.

ఖమ్మం జిల్లాలో కోట్లాది రూపాయల ప్రజాధనం పక్కదారి పడుతుంటే జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులు ఎందుకు మౌనంగా ఉన్నారని నెల్లూరి కోటేశ్వరరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రులు కేవలం హెలికాప్టర్లలో తిరగడం, పర్యటనలు చేయడం వరకే పరిమితం కాకుండా ప్రజాధనాన్ని కాపాడాల్సిన బాధ్యతను సైతం గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఈ భారీ కుంభకోణంలో మంత్రులకు, రాజకీయ నాయకులకు లేదా ఇతర ప్రజాప్రతినిధులకు ఏమైనా ప్రయోజన సంబంధాలు ఉన్నాయా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని, దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు.

జిల్లా వ్యాప్తంగా దెబ్బతిన్న ప్రతి పంటకు సమగ్రంగా సర్వే నిర్వహించి, కౌలు రైతులతో సహా నష్టపోయిన రైతులందరికీ ఎకరాకు రూ.50,000 చొప్పున ఎలాంటి ఆలస్యం లేకుండా తక్షణ పరిహారం చెల్లించాలన్నారు. దీంతో పాటు ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాల వల్ల కలిగే నష్టాల నుంచి అన్నదాతలకు రక్షణ కల్పించేందుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కోరారు.

ప్రభుత్వ ధాన్యం, సీఎంఆర్ బియ్యం వ్యవహారంలో జరిగిన అక్రమాలను వెలికితీయడంలో ప్రభుత్వం విఫలమైతే, ప్రజాధనానికి సంబంధించిన ఈ వ్యవహారాన్ని రాజకీయ ఒత్తిళ్లతో నీరుగార్చే ప్రయత్నం చేస్తే బీజేపీ కిసాన్ మోర్చా చూస్తూ ఊరుకోదని ఆయన తీవ్రస్థాయిలో హెచ్చరించారు. తక్షణమే మిల్లులపై దాడులు నిర్వహించి సీఎంఆర్ బియ్యం, బకాయిలను రికవరీ చేయని పక్షంలో, తుఫాను బాధిత రైతులకు పరిహారం చెల్లించని పక్షంలో జిల్లా వ్యాప్తంగా దశలవారీగా ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నరుకుల్ల వెంకటేశ్వర్లు, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు మండెపూడి నాగేశ్వర తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భద్రాచలం ఫుట్‌బాల్ క్లబ్ టోర్నమెంట్ విజేతగా భద్రాచలం జట్టు

- రన్నరప్‌గా డోర్నకల్ జట్టు.. తృతీయ స్థానంలో భద్రాచలం సీఆర్‌పీఎఫ్ జట్టు
- కప్‌లు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు




భద్రాచలం 9/11/26 వుదయం ప్రతినిధి:

భద్రాచలం ఫుట్ బాల్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 7, 8 తేదీల్లో భద్రాచలం ఐటీడీఏ రోడ్డులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన 7-A-SIDE ఫుట్ బాల్ టోర్నమెంట్ ఆదివారం ఎంతో ఉత్సాహభరితంగా, క్రీడాస్ఫూర్తితో ముగిసింది. రెండు రోజులపాటు సాగిన ఈ టోర్నమెంట్‌లో వివిధ ప్రాంతాలకు చెందిన ఫుట్ బాల్ జట్లు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నాయి. క్రీడాకారులు అద్భుతమైన ఆటతీరుతో ప్రేక్షకులను ఆకట్టుకోగా, ఫైనల్ పోటీలు ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగాయి. ఈ టోర్నమెంట్‌లో భద్రాచలం జట్టు అద్భుతమైన ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. డోర్నకల్ జట్టు రన్నరప్‌గా నిలిచి ద్వితీయ స్థానాన్ని సాధించగా, భద్రాచలం సీఆర్‌పీఎఫ్ జట్టు తృతీయ స్థానాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా విజేత, రన్నరప్, తృతీయ స్థానాల్లో నిలిచిన జట్లకు భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా కప్‌లను అందజేసి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడలపై కూడా ప్రత్యేక ఆసక్తి కనబరచాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే క్రీడలను జీవితంలో ఒక భాగంగా చేసుకోవడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ అలవడతాయని పేర్కొన్నారు. క్రీడలు కేవలం గెలుపోటములకు మాత్రమే పరిమితం కావని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ముఖ్యంగా జట్టు క్రీడలైన ఫుట్ బాల్‌లో పాల్గొనడం వల్ల సమిష్టి కృషి, పరస్పర సహకారం, నాయకత్వ లక్షణాలు, సమయస్ఫూర్తి, స్నేహభావం, మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని వివరించారు. నేటి యువత చెడు వ్యసనాలకు, అనవసరపు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలు, విద్య, సామాజిక సేవ వంటి సానుకూల కార్యక్రమాలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఈ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఫైనల్ పోటీలు నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ, మరింత పట్టుదలతో సాధన చేసి భవిష్యత్తులో ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం క్రీడాకారులు, అభిమానులు, యువతలో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, క్రీడాభిమానులు, స్థానిక ప్రముఖులు, పెద్ద సంఖ్యలో యువత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కార్మిక–కర్షక ఐక్యతను బలోపేతం చేద్దాం

- నవంబర్ 15న జరిగే బహిరంగ సభకు కార్మిక వర్గం పెద్ద ఎత్తున తరలిరావాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి ఎండీ సలీం

నల్గొండ జిల్లా నవంబర్ 09 వుదయం ప్రతినిధి



నల్లగొండ పట్టణ కేంద్రంలో నవంబర్ 9: అఖిలభారత రైతు సంఘం (ఏఐకేఎస్) జాతీయ 36వ మహాసభల సందర్భంగా ఈ నెల 15న నల్లగొండలో నిర్వహించనున్న బహిరంగ సభకు కార్మిక వర్గం పెద్ద ఎత్తున తరలివచ్చి కార్మిక–కర్షక ఐక్యతను బలోపేతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి ఎండీ సలీం పిలుపునిచ్చారు. సోమవారం సీఐటీయూ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభను జయప్రదం చేయాలని ముద్రించిన కరపత్రాలను సీఐటీయూ కార్యాలయంలో వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏఐకేఎస్ దేశవ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన ఉద్యమాల పురిటిగడ్డ నల్లగొండలో నవంబర్ 15 నుంచి 18 వరకు జాతీయ మహాసభలు నిర్వహించడం గర్వకారణమన్నారు. మహాసభల ప్రారంభం సందర్భంగా ఈ నెల 15న ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించే బహిరంగ సభకు కార్మికులు భారీ సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు, ఆవాజ్ జిల్లా కార్యదర్శి సైదా సయ్యద్ హషం, సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణ రెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దబ్బికార్ మల్లేష్, లకపాక రాజు, దండెంపల్లి సత్తయ్య, నల్లగొండ పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు భీమగాని గణేష్, అద్దంకి నరసింహ, గంజి రాజేష్, అనురాధ, కేవీపీఎస్ నాయకుడు బొల్లు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా కాంగ్రెస్ పార్టీ దీపావళి సంబరాలు

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

ముదిగొండ, నవంబర్ 09: వుదయం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ముదిగొండ మండలంలో కాంగ్రెస్ పార్టీ దీపావళి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. వల్లభి గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడపల్లి భాస్కర్ (బజారు) వారి నూతన ఇంటి వద్ద గ్రామ శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దీపావళి ఉత్సవాలను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం మల్లన్నపాలెం గ్రామంలో జరిగిన దీపావళి సంబరాలకు ఇన్చార్జిగా హాజరయ్యారు. పమ్మి గ్రామంలో: కాంగ్రెస్ పార్టీ (భట్టి) గారి ఆదేశానుసారం పమ్మి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇన్చార్జిగా దీపావళి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తనకు ఇంతటి అవకాశం కల్పించిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క గారికి, ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ పెద్దలకు, మండల అధ్యక్షులకు, తన స్నేహితులకు, సన్నిహితులకు, వల్లభి గ్రామ సీనియర్ నాయకులకు, తోటి మిత్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

సత్తుపల్లి మార్కెటింగ్ కమిటీ చైర్మన్గా చల్లగుళ్ళ నరసింహారావు

సత్తుపల్లి నవంబర్ 9 (వుదయం ప్రతినిధి)




సత్తుపల్లి నూతన సత్తుపల్లి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్గా చల్లగుళ్ళ నరసింహారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమై దయానంద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందని , ఎమ్మెల్యే మట్టా రాఘమై దయానంద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మట్టా దయానంద్ సిఫారిస్ తో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నూతన వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్గా చల్లగుళ్ళ నరసింహారావును ఎంపిక చేశారనీ ఎమ్మెల్యే మట్టారాగమయి దయానంద్ తెలిపారు. సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ గా చల్లగుళ్ళ నరసింహారావు ఎన్నిక పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా చైర్మన్గా ఎన్నుకోవడం పట్ల చల్లగుళ్ళ నరసింహారావు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ పాషా వెల్లి జగన్ మోహన్ రావు వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాస చంద్రశేఖర్ రెడ్డి సుబ్బారెడ్డి చెన్నారావు దొడ్డాకుల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

కార్తీక మాసం తొలిరోజు పురాతన శివాలయంలో ప్రత్యేక పూజలు

ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలి : పున్న కైలాష్ నేత

నల్గొండ జిల్లా నవంబర్ 09 వుదయం ప్రతినిధి



నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణ కేంద్రంలో కార్తీక మాసం మొదటి రోజు సందర్భంగా కేతేపల్లి మండలం గుడివాడ గ్రామంలోని కాకతీయుల కాలం నాటి పురాతన శివాలయంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం మండల ముఖ్య నాయకులు, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఆయన శివాలయాన్ని దర్శించుకుని పరమశివుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు కలగాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆ పరమశివుడిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్తీక మాసం ఆధ్యాత్మిక చింతనకు, భక్తిభావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.

ప్రతి ఫిర్యాదును గడువులోగా పరిష్కరించాలి

భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట

భద్రాచలం 09 నవంబర్ 26 వుదయం ప్రతినిధి



ప్రజల సమస్యలను గుర్తించి వాటికి సత్వర పరిష్కారం చూపడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు భద్రాచలం డివిజన్ పరిధిలోని వివిధ మండలాల ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి భద్రాచలం డివిజన్ పరిధిలోని వివిధ మండలాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలను సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖకు సంబంధించిన భూ సమస్యలు, భూ రికార్డుల సవరణలు, పట్టాదారు సంబంధిత సమస్యలు, పింఛన్ల మంజూరు, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందకపోవడం తదితర అంశాలపై ప్రజలు తమ దరఖాస్తులను సమర్పించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యల తీవ్రతను, పరిష్కారానికి సంబంధించిన శాఖల వివరాలను తెలుసుకుంటూ సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత డివిజన్ స్థాయి అధికారులకు పంపిస్తూ, ప్రతి ఫిర్యాదుపై ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పదేపదే తిరగాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును కేవలం దరఖాస్తుగా మాత్రమే పరిగణించకుండా, దాని వెనుక ఉన్న ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకుని పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో అవసరమైన పరిశీలనలు నిర్వహించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు అవసరమైన సేవలను సకాలంలో అందిస్తూ పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజావాణిలో స్వీకరించిన అన్ని దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలాంటి పెండింగ్ లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఏవో భగవాన్ రెడ్డి, నయబ్ తహసీల్దార్ వినయ్ శీల శ్రీరామ్, భద్రాచలం డివిజన్ పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన డివిజనల్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ కార్యాలయంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

సూర్యాపేట, నవంబర్ 8 వుదయం ప్రతినిధి




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ లోని వారి కార్యాలయంలో కౌన్సిలర్ ఎల్గూరి ఇందిరా వీరయ్య గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ధరావత్ లింగా నాయక్, అనంతుల యాదగిరి, సాజిద్ ఖాన్, ఎస్సీ సెల్ నాయకులు కొత్తపల్లి వెంకన్న, పిడమర్తి ఉపేందర్, పటాన్ నబి ఖాన్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి బంధం విష్ణు, నజీర్, జావిద్, సోహెల్, రమాదేవి, నర్సింగ్ కిరణ్, నర్సింగ్ మహేష్, కరీం, సాత్విక్ రెడ్డి, గాలి వికాస్ తదితరులు పాల్గొన్నారు.

మేకల అభినవ్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా మునాస కృష్ణయ్య

జనరల్ సెక్రటరీగా పాలడుగు నాగార్జున, ట్రెజరర్‌గా కాటిక వెంకటేశ్వర్లు ఎన్నిక

నల్గొండ జిల్లా నవంబర్ 09 వుదయం ప్రతినిధి



నల్లగొండ పట్టణం కేంద్రంలో మేకల అభినవ్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సభ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు. అసోసియేషన్‌లో సుమారు 170 మంది సభ్యులు ఉండగా, వారి భాగస్వామ్యంతో 21 మందితో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా మునాస కృష్ణయ్య, జనరల్ సెక్రటరీగా పాలడుగు నాగార్జున, ట్రెజరర్‌గా కాటిక వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా కార్పొరేటర్ అల్లి సుభాష్ యాదవ్, ఎండీ జమాల్, కత్తుల తులసీదాసు, గట్టు కృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పంగా నాగరాజు, ముత్యాల సర్వే గౌడ్, తోనుపునూరి ప్రభాకర్ గౌడ్, రాసమల్ల శేఖర్, సహాయ కార్యదర్శులుగా పేరుపి ప్రభాకర్ రావు, కరాకంటి జానయ్య, కత్తుల శివరాజ్ ఎన్నికయ్యారు. ఆడిట్ కమిటీ సభ్యులుగా తెల్లమేకల శ్రీనివాస్, రావుల కోటేష్, కందుల అశోక్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మునాస కృష్ణయ్య, జనరల్ సెక్రటరీ పాలడుగు నాగార్జున మాట్లాడుతూ వాకర్స్ ఆరోగ్య పరిరక్షణతో పాటు విద్య, క్రీడలు, ఆటపాటలు, ఆత్మీయ సమ్మేళనాలు, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ వివిధ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

మేకల అభినవ్ స్టేడియం అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని, వాకింగ్ ట్రాక్ మెరుగుదల, మంచినీటి సౌకర్యం, జిమ్ ఏర్పాటు, వాకర్స్‌కు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమస్యలను జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. స్టేడియాన్ని కేవలం వాకింగ్‌కే పరిమితం చేయకుండా ఆరోగ్యం, ఆహ్లాదం, ఐక్యత, సామాజిక చైతన్యానికి వేదికగా తీర్చిదిద్దుతామని, ఇందుకు సభ్యులందరి సహకారం అవసరమని వారు కోరారు.



తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార యాత్ర 47వ రోజు

యాదాద్రి భువనగిరి జిల్లా, వుదయం ప్రతినిధి

డప్పుల దరువులతో భువనగిరి దద్దరిల్లింది.. జై బీసీ నినాదాలతో పట్టణ వీధులు హోరెత్తాయి. యువత కేరింతలు, మహిళల ఆటపాటలు, సంప్రదాయ నృత్యాలు, భారీ జనసందోహం మధ్య తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార యాత్ర ఉత్సాహభరితంగా సాగింది. బీసీలకు రాజకీయ అధికారంలో సముచిత వాటా కల్పించాలనే లక్ష్యంతో తీన్మార్ మల్లన్న చేపట్టిన పాదయాత్ర సోమవారం 47వ రోజుకు చేరుకుంది. భువనగిరి నుంచి యాదగిరిగుట్ట వైపు సాగిన యాత్రకు అడుగడుగునా ప్రజలు ఘనస్వాగతం పలికారు. డప్పుల మోతల మధ్య యువత, మహిళలు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ మల్లన్నకు సంఘీభావం ప్రకటించారు. భువనగిరి–యాదగిరిగుట్ట మార్గం జనసంద్రంగా మారగా, యాత్రలో వివిధ బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బీసీల హక్కులు, ఆత్మగౌరవం, రాజకీయ అధికార సాధన కోసం సాగుతున్న ఈ పోరాటానికి ప్రజల నుంచి వెల్లువెత్తిన స్పందన యాత్రలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. జన నీరాజనాల మధ్య మల్లన్న పాదయాత్ర ముందుకు సాగింది.

నిత్య అన్నదాన కార్యక్రమానికి రూ.లక్ష పైగా విరాళం




భద్రాచలం 9/11/26 వుదయం ప్రతినిధి:

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి భక్తులు, దాతలు అందిస్తున్న సహాయ సహకారాలు ఎంతో అభినందనీయమని చెప్పవచ్చు. భగవంతుని సేవలో భాగంగా అన్నదాన కార్యక్రమానికి తమ వంతు సహకారం అందిస్తూ పలువురు భక్తులు ఆధ్యాత్మిక సేవా భావాన్ని చాటుకుంటున్నారు. ఈ క్రమంలో భద్రాచలం పట్టణంలోని అశోక్ నగర్ కాలనీకి చెందిన శ్రీ కె. రామకృష్ణ గారు, శ్రీమతి వనజ దంపతులు శ్రీ సీతారామచంద్రస్వామివారి నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహణ నిమిత్తం రూ.1,00,116/- (ఒక లక్ష నూట పదహారు రూపాయలు) విరాళంగా అందజేసి తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. భద్రాద్రి రామయ్య సన్నిధిలో భక్తులకు ప్రతిరోజూ అన్నప్రసాదం అందించే పవిత్రమైన అన్నదాన కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించడం ద్వారా రామకృష్ణ – వనజ దంపతులు ఆదర్శంగా నిలిచారు. తమ సంపాదనలో కొంత భాగాన్ని భగవంతుని సేవకు, భక్తుల అన్నదానానికి కేటాయించడం ఎంతో గొప్ప మనసుకు నిదర్శనమని పలువురు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీ కె. రామకృష్ణ గారు, శ్రీమతి వనజ దంపతులకు భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామివారి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, వారు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో, కుటుంబ సమేతంగా చిరకాలం సంతోషంగా జీవించాలని ఆకాంక్షిస్తున్నారు. భక్తితో చేసే చిన్న సహాయమైనా భగవంతుని సన్నిధిలో ఎంతో విలువైనదని, అన్నదానం వంటి పవిత్ర సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమ శక్తి మేరకు సహకరించాలని భక్తులు కోరుతున్నారు. జై శ్రీరామ్! జై భద్రాద్రి రామయ్య!

బంగారిగడ్డలో కాంగ్రెస్ నాయకుల పరామర్శ

చండూరు, నవంబర్ 9 (వుదయం):



చండూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బంగారిగడ్డ మాజీ ఎంపీటీసీ పల్లె వెంకన్న మాతృమూర్తి పల్లె సత్తమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత సోమవారం ఆమె స్వగ్రామం బంగారిగడ్డకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుంకరి శివ నారి, కార్యదర్శి ఇరిగి నర్సిమ్మ, చండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి నర్సిమ్మ, మండల నాయకులు ఇరిగి రాజు, ఇరిగి సల్మాన్, బొడ్డు ప్రభాకర్, బోయపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

పక్షవాతంతో బాధపడుతున్న హోంగార్డు సత్యనారాయణకు సమాచారం గ్రూప్ అండ

వైద్య ఖర్చులు, ఫిజియోథెరపీ చికిత్స నిమిత్తం రూ.30,200 ఆర్థిక సహాయం

భద్రాచలం 9/11/26 వుదయం ప్రతినిధి:



పట్టణ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ ఇటీవల పక్షవాతానికి గురికావడంతో తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. విధి నిర్వహణలో భాగంగా ప్రజలకు సేవలందిస్తూ జీవనం సాగిస్తున్న ఆయన కుటుంబంపై వరుసగా ఆరోగ్య సమస్యలు విరుచుకుపడటంతో ఆ కుటుంబం తీవ్ర ఆవేదనకు, ఆర్థిక ఇబ్బందులకు గురవుతోంది. వివరాల్లోకి వెళితే.. సుమారు రెండు సంవత్సరాల క్రితం సత్యనారాయణ భార్య రమాదేవి బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు ఆమెకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు. భార్య అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఇప్పటికే వైద్య చికిత్సల కోసం కుటుంబం ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మరో పిడుగులాంటి సంఘటన చోటుచేసుకుంది. సుమారు 20 రోజుల క్రితం సత్యనారాయణ కూడా పక్షవాతానికి గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై ఆయనను కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఆర్థిక వనరులు లేకపోవడంతో ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఈ విషయం సమాచారం గ్రూప్ అడ్మిన్ విజ్జగిరి రాజా కిరణ్ దృష్టికి రావడంతో ఆయన వెంటనే స్పందించారు. తోటి మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అనే భావనతో గ్రూప్ సభ్యులకు పరిస్థితిని వివరించి ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన గ్రూప్ సభ్యులు తమకు తోచిన విధంగా విరాళాలు అందించేందుకు ముందుకు వచ్చారు. అందరి సహకారంతో ఒక్కరోజులోనే మొత్తం రూ.30,200 నగదు సమకూరడం విశేషం. సేకరించిన ఈ మొత్తాన్ని సోమవారం పట్టణ సీఐ సట్ల రాజు చేతుల మీదుగా హోంగార్డు సత్యనారాయణకు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ సట్ల రాజు స్వయంగా బాధితుడి నివాసానికి వెళ్లి సత్యనారాయణ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

సమాచారం గ్రూప్ సేవలు అభినందనీయం: పట్టణ సీఐ సట్ల రాజు

ఈ సందర్భంగా పట్టణ సీఐ సట్ల రాజు మాట్లాడుతూ.. 2018 సంవత్సరం నుంచి సమాచారం అనే వాట్సాప్ గ్రూప్ ద్వారా ప్రజలకు అవసరమైన సమాచారాన్ని చేరవేయడమే కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ గ్రూప్ సభ్యులు చురుకుగా పాల్గొంటున్నారని ప్రశంసించారు.

నకిలీ మరణ ధ్రువీకరణ పత్రంతో కారుణ్య ఉద్యోగం

- రూ.13 లక్షలకు ఒప్పందం.. 14 మంది అరెస్ట్
- రూ.5 లక్షల నగదు, కంప్యూటర్, ప్రింటర్, 12 సెల్‌ఫోన్లు స్వాధీనం
- కుటుంబ సభ్యులు, బంధువులు, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది కుమ్మక్కు



నల్గొండ జిల్లా నవంబర్ 09 వుదయం ప్రతినిధి

నల్గొండ పట్టణ కేంద్రంలో జిల్లా ఎస్పీ ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ చేసినప్పటికీ విధుల్లో ఉండగానే మరణించినట్లు నకిలీ మరణ ధ్రువీకరణ పత్రం సృష్టించి, ఆయన కుమారుడికి కారుణ్య నియామకం కింద ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించిన భారీ మోసాన్ని నల్గొండ జిల్లా పోలీసులు ఛేదించారు. ఈ వ్యవహారంలో కుటుంబ సభ్యులు, బంధువులు, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది సహా మొత్తం 14 మందిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను ఆయన వివరించారు.

పదవీ విరమణ తర్వాత మరణం.. విధుల్లో ఉండగానే చనిపోయినట్లు రికార్డులు

శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్‌గా పనిచేసిన చామకూరి వెంకటేశ్వర్లు 2025 మే 31న పదవీ విరమణ పొందారు. అనారోగ్యంతో బాధపడుతూ అదే ఏడాది నవంబర్ 17న మృతి చెందారు. అయితే ఆయన విధుల్లో ఉండగానే 2025 మే 28న మరణించినట్లు తప్పుడు రికార్డులు సృష్టించి, కుమారుడు చామకూరి రాజుకు కారుణ్య నియామకం కల్పించేలా నిందితులు కుట్ర పన్నారు.

రూ.13 లక్షలకు ఒప్పందం

ఈ కుట్రలో భాగంగా మృతుడి భార్య వసంతతో రూ.13 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. మృతుడి బంధువులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో నకిలీ పత్రాల తయారీకి పథకం రచించారు. మీసేవ కేంద్రం ద్వారా ఆధార్ కార్డులో చిరునామాను మార్చి, నల్గొండ పట్టణంలోని చైతన్యపురి కాలనీలో నివసిస్తున్నట్లు తప్పుడు వివరాలు నమోదు చేయించారు.

మున్సిపాలిటీలో నకిలీ ధ్రువీకరణ పత్రం

తప్పుడు ఆధార్ వివరాల ఆధారంగా నల్గొండ మున్సిపాలిటీ నుంచి నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాన్ని పొందారు. ఈ ప్రక్రియలో మున్సిపల్ సిబ్బంది, మీసేవ కేంద్ర నిర్వాహకులు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం ఆ ధ్రువీకరణ పత్రాన్ని ఉపయోగించి కారుణ్య నియామకం కోసం దరఖాస్తు చేశారు. వైద్య ఆరోగ్య శాఖలోని పలువురు ఉద్యోగులు తప్పుడు విచారణ నివేదికలు రూపొందించి ఫైలును ముందుకు పంపడంతో చామకూరి రాజుకు దామరచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉద్యోగం లభించింది.

రూ.5 లక్షల నగదు స్వాధీనం

నల్గొండ మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ ఫిర్యాదు మేరకు ఈ నెల 4న నల్గొండ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ కె. శివరామిరెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టి అక్రమాన్ని వెలుగులోకి తెచ్చాయి. ఈ కేసులో మొత్తం 14 మందిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. వారి నుంచి రూ.5 లక్షల నగదు, కంప్యూటర్, ప్రింటర్, 12 సెల్‌ఫోన్లు, మృతుడి ఫొటోను స్వాధీనం చేసుకున్నారు.

పోలీసు బృందానికి ఎస్పీ అభినందనలు

ఈ కేసు దర్యాప్తులో వన్‌టౌన్ ఇన్‌చార్జి సీఐ కె. ఆది రెడ్డి, నల్గొండ రూరల్ ఎస్ఐ బి. శివప్రసాద్, టూటౌన్ ఎస్ఐ డి. సైదాబాబు, వన్‌టౌన్ ఎస్ఐలు ఎన్. వెంకట్ నారాయణ, జె. సైదులుతో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కేసును ఛేదించిన పోలీసు బృందాన్ని ఎస్పీ అభినందించారు.

వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దు

ది మిషన్ ఫౌండర్, ఎక్సైజ్ సీఐ కొట్టే ఏడుకొండలు



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ 09 వుదయం ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో. డ్రగ్స్, గంజాయి, మద్యం, బెట్టింగ్ వంటి వ్యసనాలకు దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ది మిషన్ ఫౌండర్, ఎక్సైజ్ సీఐ కొట్టే ఏడుకొండలు యువతకు పిలుపునిచ్చారు. మునిపంపుల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రామన్నపేట పోలీస్, ఎక్సైజ్ శాఖల సహకారంతో సోమవారం 'హలో యువత.. ఎటువైపు నీ భవిత!' అనే నినాదంతో గ్రామ యువతకు మత్తు పదార్థాలు, బెట్టింగ్ తదితర వ్యసనాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచి బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏడుకొండలు మాట్లాడుతూ యువత దేశానికి, సమాజానికి భవిష్యత్తు ఆశాకిరణాలని, అలాంటి యువత మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను అంధకారం చేసుకోవడం బాధాకరమన్నారు. డ్రగ్స్, గంజాయి వినియోగం ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా కుటుంబ వ్యవస్థను, సామాజిక సంబంధాలను విచ్ఛిన్నం చేస్తుందని హెచ్చరించారు.

బెట్టింగ్‌తో ఆర్థికంగా నష్టపోవద్దు

రామన్నపేట ఎస్ఐ గోపతి సతీష్ మాట్లాడుతూ ఆన్‌లైన్ బెట్టింగ్, జూదానికి అలవాటుపడి యువత ఆర్థికంగా నష్టపోవడంతో పాటు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని తెలిపారు. తల్లిదండ్రుల ఆశయాలను, కుటుంబ సభ్యుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. విద్య, ఉద్యోగం, ఉపాధి, క్రీడలు, సామాజిక సేవ వంటి నిర్మాణాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని కోరారు. మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగం గురించి తెలిస్తే పోలీసు, ఎక్సైజ్ శాఖల దృష్టికి తీసుకురావాలన్నారు.

మత్తు రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి

సర్పంచి బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ గ్రామ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలనే ఉద్దేశంతోనే అవగాహన సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. మునిపంపుల గ్రామాన్ని మత్తు పదార్థాలు, బెట్టింగ్, ఇతర వ్యసనాలకు దూరంగా ఉన్న ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ అరుణ్‌కుమార్, ఉప సర్పంచి తొల్ల క్రాంతికుమార్, విఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాంరెడ్డి, సామాజిక కార్యకర్త నీలం శేఖర్, ఉపాధ్యాయులు కుక్కడపు రమేష్, పాలకవర్గ సభ్యులు, మాజీ ఎంపీటీసీ గాదె పారిజాత, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్



నల్గొండ జిల్లా నవంబర్ 09 వుదయం ప్రతినిధి

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ డిమాండ్ చేశారు. ఈరోజు మిర్యాలగూడలో మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మిర్యాలగూడను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు పరిపాలనా సౌలభ్యం కలగడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు. జిల్లా ఏర్పాటుతో విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి, మౌలిక సదుపాయాల రంగాల్లో అభివృద్ధికి మరింత అవకాశం ఉంటుందని అన్నారు. మిర్యాలగూడ ప్రాంత భౌగోళిక పరిస్థితులు, ప్రజల అవసరాలు, అభివృద్ధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేక జిల్లా ఏర్పాటుపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. జిల్లా సాధన కోసం ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని రాపోలు పరమేష్ పిలుపునిచ్చారు.

మాజీ సర్పంచ్ గోన ఎల్లమ్మకు ఘన నివాళి



ఎమ్మెల్సీ తకెళ్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పరామర్శ

నల్గొండ జిల్లా నవంబర్ 09 వుదయం ప్రతినిధి

నల్గొండ జిల్లా కనగల్ మండలంలోని ఎం. గౌరారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు గోన రవీందర్ రావు మాతృమూర్తి, మాజీ సర్పంచ్ గోన ఎల్లమ్మ ఇటీవల మృతి చెందడంతో పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తకెళ్లపల్లి రవీందర్ రావు, నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పాల్గొని గోన ఎల్లమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం గోన రవీందర్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు యాదయ్య, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు కరణ్ జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చేవారం 200 ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారమే లక్ష్యం

- పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల్లో 75 శాతం పరిష్కరించాలి
- అధికారులకు కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశం



నల్గొండ జిల్లా నవంబర్ 09 వుదయం ప్రతినిధి

నల్లగొండ పట్టణ కేంద్రంలో నేడు ప్రజావాణిలో అందిన పెండింగ్ ఫిర్యాదుల్లో వచ్చే వారంలోగా 75 శాతం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ప్రస్తుతం 301 ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిలో వచ్చే వారంలోగా 200 ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు. ఆ తర్వాతి వారంలో మిగిలిన మరో 100 ఫిర్యాదులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 30 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న 149 ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని, సంబంధిత శాఖల అధికారులు సెక్షన్ సూపరింటెండెంట్లతో సమీక్షించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.

వసతి గృహాల్లో నాణ్యతకు ప్రాధాన్యం

మండల ప్రత్యేక అధికారులు వసతి గృహాలను తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెలలో మరుగుదొడ్ల నిర్వహణ, భోజన నాణ్యత, వసతి గృహాల పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాల విద్యార్థులందరికీ ఈ నెలాఖరులోగా ఆధార్ కార్డులు జారీ చేయాలని, మధ్యలో బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించే ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పైపులైన్ల మరమ్మతులు, చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, తాగునీటి ప్రాధాన్యత, వర్షపు నీటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వి.బి.జి. రాంజీ పథకం కింద మంజూరైన పనులన్నింటినీ క్షేత్రస్థాయిలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అనర్హులకు పెన్షన్లు ఇవ్వొద్దు

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన చేయూత పెన్షన్లను నిబంధనల ప్రకారం అర్హులైన వారికే పంపిణీ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులకు పెన్షన్లు మంజూరు చేయరాదని స్పష్టం చేశారు. ఈ నెల 12న జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యుడు జాతోతు హుస్సేన్ జిల్లా పర్యటనకు రానున్న నేపథ్యంలో, అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో షెడ్యూల్డ్ తెగల ప్రజలకు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన నివేదికలను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ప్రతి నెల ఐదో తేదీలోగా ఆ నెలలో చేపట్టే అధికారిక పర్యటనల డైరీని సమర్పించాలని తెలిపారు. వార్తాపత్రికల్లో ప్రచురితమయ్యే ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించి వివరణతోపాటు తీసుకున్న చర్యల నివేదికను అందజేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టరేట్ ఏవో మోతీలాల్‌ను ఆదేశించారు.

85 మంది నుంచి వినతుల స్వీకరణ

సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 85 మంది ఫిర్యాదుదారులు తమ దరఖాస్తులను సమర్పించారు. వీటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 39, ఇతర శాఖలకు సంబంధించి 46 ఫిర్యాదులు అందాయి. శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి, డీఆర్ఓ దశరథ్, డీఆర్డీఓ శేఖర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.

రెవెన్యూ శాఖకు సంబంధించిన పెండింగ్ సమస్యలను త్వరగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



యాదాద్రి భువనగిరి జిల్లా వుదయం ప్రతినిధి

సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ సమక్షంలో రెవెన్యూ సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా, ప్రాజెక్టుల వారీగా భూసేకరణ పురోగతిని సమీక్షించారు. భూసేకరణకు సంబంధించి PN, PD, అవార్డు జారీ, పరిహారం చెల్లింపులు, భూముల స్వాధీనం, సేకరించిన భూముల వివరాలను భూ భారతి పోర్టల్‌లో నమోదు చేసిన అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా పెండింగ్ అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. RRR పరిహారం చెల్లింపుల్లో లబ్ధిదారుల వారీగా ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు పరిహారం అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బునాది గాని కాలువకు సంబంధించిన పరిహారం చెల్లింపుల పురోగతిని గ్రామాల వారీగా సమీక్షించి, పెండింగ్ చెల్లింపులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే భూ భారతి పోర్టల్‌లో పాత, కొత్త పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, రీ–సర్వే పురోగతి, SIR/MLC పెండింగ్ క్లెయిమ్స్, GO 59 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, మండల తహసీల్దార్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఏపీ కూటమి తరపున గెలిచిన ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపిన దమ్మపేట మండల టీడీపీ నాయకులు

దమ్మపేట నవంబర్ 9 (వుదయం ప్రతినిధి):

మునిసిపల్ ఎన్నికల్లో ఇచ్చిన విధంగానే జిల్లా,మండల పరిషత్ ఎన్నికల్లో కూడా ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూటమి ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారని దమ్మపేట తెలుగు దేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు.ఇంతటి ఘన విజయాన్ని అందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి కూటమి తరపున గెలిచిన నగర మేయర్, మున్సిపల్ చైర్మన్లు జడ్పిటిసి, ఎంపీటీసీలకు దమ్మపేట మండల తెలుగు దేశం పార్టీ తరపున మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.సోమవారం ఉదయం దమ్మపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ ఏపీ లో కూటమి తరపున గెలిచిన మేయర్లు, మునిసిపల్ చైర్మన్లు, జడ్పిటిసి, ఎంపిటిసి,లకు ఆంధ్రప్రదేశ్ ఓటర్లకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ మీడియా సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు ఎండి వలీపాషా, సొసైటీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప,తెలుగు రైతు అధ్యక్షులు గడ్డిపాటి సత్యనారాయణ,నాయుడు వీరాస్వామి,బొల్లా మోహన్ రావు, పారుపల్లి భద్రం,భోగి సత్యం, చిర్ర ధర్మారావు, నాయుడు సుబ్బారావు, పానుగంటి రామారావు, అల్లాడి అప్పారావు,ఒకే కుమారి చక్రపు ప్రసాదు, కృష్ణమూర్తి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీకి అంబేద్కర్ చిత్రపటం బహూకరణ

అభినందించిన గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు



అనంతగిరి నవంబర్ 09 వుదయం

మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామ పంచాయితీకి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని గ్రామానికి చెందిన కలకొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో సోమవారం బహూకరించారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే నేడు అందరికీ సమాన హక్కులు స్వేచ్ఛ లభించాయని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఆయన చిత్రపటం ఉండటం గ్రామస్తులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కలకొండ శ్యామ్, కలకొండ భరత్, కలకొండ శేఖర్, కలకొండ బిక్షం, గ్రామ పంచాయితీ కార్యదర్శి సౌమ్య ,గ్రామపెద్దలు కొల్లు సుబ్బారావు, సీనియర్ మేట్ చింత సునిత, చింతా రాములు, గ్రామ పంచాయితీ సిబ్బంది విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి.. ఆరోగ్యకరమైన జీవితాన్ని ఎంచుకోండి




యాదాద్రి భువనగిరి జిల్లా. వుదయం ప్రతినిధి

జిల్లా ఎస్పీ శ్రీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు, విద్యార్థులకు, యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక మరియు సామాజిక దుష్పరిణామాలను వివరించారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, తమ భవిష్యత్తును బంగారు బాటలో నిర్మించుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల విక్రయం, అక్రమ రవాణా వంటి కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యాసంస్థలు, ఉపాధ్యాయులు మరియు సమాజంలోని ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు

జన్మదినం, దీపావళి పర్వదినం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యేలు



నల్గొండ జిల్లా నవంబర్ 09 వుదయం ప్రతినిధి

కొడంగల్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్‌రెడ్డిని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు, దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు



చండూరులో మహాప్రస్థానం..

- ఇక అంతిమయాత్ర మరింత ప్రశాంతం!
- లాంఛనంగా ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

చండూరు, నవంబర్ 9 (వుదయం): కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచేందుకు చండూరు మున్సిపాలిటీ మరో ముందడుగు వేసింది. పట్టణ ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ.. అంతిమ సంస్కారాల నిర్వహణను సులభతరం చేసేందుకు ఏర్పాటు చేసిన 'స్వర్గపురి' వాహనాన్ని మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మరియు పాలకవర్గ సభ్యులు ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ.. కుటుంబంలో ఎవరైనా మరణించినప్పుడు ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, 10 వార్డుల ప్రజల సౌకర్యార్థం ఈ వాహనాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. మానవతా దృక్పథంతో చేపట్టిన ఈ కార్యక్రమం ఆపద సమయంలో కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందని పేర్కొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ మాట్లాడుతూ క్లిష్ట పరిస్థితుల్లో ప్రజలకు ఈ వాహనం ఎంతగానో ఉపయోగపడుతుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, కో–ఆప్షన్ సభ్యులు, పట్టణ ప్రముఖులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంట్లో దీపావళి పండుగ

దండేపల్లి: నవంబర్ 09 (వుదయం విలేఖరి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి పతం కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు పూర్తి అయిన సందర్భంగా వారి ఇళ్లలో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇందిరమ్మ ఇంటిలో దీపావళి అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఆదివారం కన్నేపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల కుటుంబం దీపావళి వేడుకలను నిర్వహించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మా ఇండ్లలో వెలుగులు చూస్తున్నామని మేము కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని అన్నారు గ్రామ సర్పంచ్ చుంచు నగేష్,ఉపసర్పంచ్ శంకరయ్య,మాజీ ఎంపిటిసి సభ్యులు ముత్తే నారాయణ, వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలో ఘనంగా దీపావళి వేడుకలు

కామారెడ్డి, నవంబర్ 9 (వుదయం ప్రతినిధి):-

కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాల్లో ఆదివారం దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే సాయంత్రం లక్ష్మీదేవి, గణపతిని పూజించి స్వీట్లు పంచారు. జిల్లాలోని మద్నూర్ లో మాత్రం ఐదు రోజుల పాటు పండగను జరుపుకుంటారు. దీపావళికి రెండు రోజుల ముందు నుంచే ఇక్కడ సందడి కనిపించింది. పూజ సామాగ్రి, టపాకాయలు, స్వీట్లు, పండ్ల దుకాణాలు కిటకిటలాడాయి. ఆయా ప్రాంతాలన్నీ జనంతో కిక్కిరిశాయి. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రజలందరూ టపాకాయలు కాల్చి దీపావళి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు.

కార్తీక మాసంలో ఆకాశ దీపానికి విశిష్ట స్థానం

అర్చకులు వంశీకృష్ణ శర్మ



సూర్యాపేట, నవంబర్ 9: వుదయం ప్రతినిధి

కార్తీక మాసంలో ఆకాశ దీపానికి విశిష్ట స్థానం కలదని శ్రీ సంతోషిమాత దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ తెలిపారు.కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శ్రీ సంతోషిమాత దేవాలయంలో సోమవారం సాయంత్రం ఆకాశ దీపాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పితృదేవతలకు వెలుగు నిచ్చే పవిత్ర సాంప్రదాయమే ఆకాశ దీపమని, హరిహరుల అనుగ్రహం కోసం దీపారాధన చేస్తారని తెలిపారు. కార్తీక మాసంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడాన్ని భక్తులు పవిత్రమైన ఆచారంగా భావిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్, కోశాధికారి కొత్త మల్లికార్జున్, కార్తీక మాస పూజల నిర్వాహక సభ్యులు గోపారపు రాజు, స్వరూప రాణి దంపతులు, దేవాలయ అర్చకులు అశోక్ మిశ్రా, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ సంస్కృతి.. సంప్రదాయాలకు ప్రతీక దండారి, గుస్సాడి

బోథ్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఆడే గజేందర్



ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, నవంబర్ 9 :

ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు వారి జీవన విధానానికి ప్రతిబింబాలని, వాటిని కాపాడుకుంటూ భావితరాలకు అందించాలని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఆడే గజేందర్ అన్నారు. దండారి, గుస్సాడి ఉత్సవాలు ఆదివాసీ సంస్కృతి వైభవాన్ని చాటుతాయని పేర్కొన్నారు. తలమడుగు మండలం సకినాపూర్‌లో సోమవారం నిర్వహించిన దండారి, గుస్సాడి ఉత్సవాల్లో మాజీ ఎంపీ సోయం బాపురావు, మాజీ జడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి, ఆత్మ చైర్మన్ కొడల నారాయణతో కలిసి ఆడే గజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంప్రదాయ నృత్యాలు, కళారూపాలను వీక్షించారు. గ్రామస్థులతో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా గజేందర్ మాట్లాడుతూ.. ఆదివాసీల ఆచార వ్యవహారాలు, కళలు, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఇలాంటి పండుగలను భావితరాలకు పరిచయం చేయాలని సూచించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ గౌరవం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బొల్లరపు బాబన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కసుల ప్రతాప్, మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్, ప్రకాశ్‌రావు, గ్రామ పటేల్ నైతం అయ్యు, ఆత్రం జంగు, సిదాం చిన్ను, సర్పంచ్ మేస్రం నికిత నగేశ్, రూయ్యాడి సర్పంచ్ ఉడుగు రాకేశ్, కప్పర్ దేవి సర్పంచ్ వినాయక్‌రావు, ఉపసర్పంచ్ ఆత్రం సంతోష్, అనుపట్ల సంజీవ్‌కుమార్, బుక రాములు, యండి సద్దాం, మండల ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి, సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను సాకారం చేసిన ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు



కామారెడ్డి, నవంబర్ 9 (వుదయం ప్రతినిధి):-

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. దీపావళి పండుగను పురస్కరించుకుని కామారెడ్డి నియోజకవర్గంలోని కామారెడ్డి మండల పరిధిలోని..గూడెం తిమ్మక్‌పల్లి, గర్గుల్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారుల కుటుంబాల మధ్యకు వెళ్లిన ఆయన, వారితో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. నూతన గృహాల్లో దీపాలు వెలిగించి, బాణాసంచాలు కాల్చి , పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పేదల ఇళ్లలో ఆనందం, సంతోషం నింపాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ, చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలతో కలిసి భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.. పేదవాడికి సొంత ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు, పైకప్పు మాత్రమే కాదని, అది ఆత్మగౌరవానికి, భద్రతకు, కుటుంబ భవిష్యత్తుకు ప్రతీక అని అన్నారు. జీవితాంతం అద్దె ఇళ్లలో ఉంటూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను నిజం చేయాలనే గొప్ప సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేని సందీప్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీ రాజా గౌడ్, ఇప్ప శ్రీనివాస్, భూమణి బాలరాజ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఇలియాస్, కోలిమి భీమ్ రెడ్డి, గోనె శ్రీనివాస్, జావిద్, యూనిస్ , సిద్దిక్ , మాజీద్ , రామ్మోహన్, అలి బిన్ అబ్దుల్లా, బబ్లు, యాదగిరి గౌడ్, కొండి అశోక్, చిట్టిబాబు, లడ్డు, ఫంగ శ్రీనివాస్ , లింబాద్రి , రవి, సుదర్శన్, రవితేజ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

తిర్యాని కొలంగూడాలో ఘనంగా దండారి ఉత్సవాలు



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, నవంబర్ 9:

తిర్యాణి మండలంలోని కొలం గూడా లో దండారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా గిరిజనులు తమ సంప్రదాయ వస్త్రధారణతో ప్రత్యేక అలంకరణలు చేసుకొని ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు, పురుషులు కలిసి సంప్రదాయ కోలాటం ఆడుతూ, దండారి దరువులకు అనుగుణంగా ఉత్సాహంగా నృత్యాలు చేశారు. సంప్రదాయ వాయిద్యాల మోతతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గిరిజనుల నృత్యాలు, కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దండారి ఉత్సవాలు ఆదివాసీల ఆత్మగౌరవానికి, అస్తిత్వానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తున్న ఆచార వ్యవహారాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దండారి నృత్యాలు కేవలం వినోదం మాత్రమే కాదని, ఆదివాసీల జీవన విధానం, ఐక్యత, సోదరభావానికి ప్రతిబింబమని తెలిపారు. ఆధునిక కాలంలోనూ యువత తమ మూలాలను మరచిపోకుండా సంప్రదాయ కళలు, ఆచారాలను గౌరవిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇలాంటి ఉత్సవాలు ఆదివాసీ సంస్కృతి వైభవాన్ని ప్రపంచానికి చాటిచెబుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తిర్యాణి ఎస్ఐ సుబ్బారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నైతం రామచందర్, కూన సురేష్, బాబురావు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో పత్తి దగ్ధం.. బాధితులకు నరేశ్ జాదవ్ భరోసా

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, నవంబర్ 9 :



షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లో నిల్వ ఉంచిన పత్తికి మంటలు అంటుకుని దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో బాధిత కుటుంబానికి డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ నరేశ్ జాదవ్ అండగా నిలిచారు. ప్రమాద సమయంలో అక్కడే ఉన్న ఆయన వెంటనే స్పందించి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి స్వయంగా మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. మంటలను అదుపులోకి తీసుకురావడంతో మరింత పత్తి దగ్ధం కాకుండా కొంతమేర కాపాడగలిగారు. గుడిహత్నూర్ మండలం తోషం తండాకు చెందిన ఆడే శీల (భర్త గోవింద్) ఇంట్లో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మంటలు చెలరేగడంతో ఇంట్లో నిల్వ ఉంచిన పత్తి దగ్ధమైంది. ఘటన అనంతరం నరేశ్ జాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి జరిగిన నష్టాన్ని తెలుసుకున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి తగిన నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు అసిఫ్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పత్తి రైతులకు మద్దతు ధర కల్పించాలి

ఆసిఫాబాద్(వుదయం ప్రతినిధి)



మహారాష్ట్రలో క్వింటాల్ పత్తికి రూ.9 వేలకు పైగా ధర లభిస్తుండగా, తెలంగాణలో రైతులకు గిట్టుబాటు ధర దక్కకపోవడం బాధాకరమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు అరిగెల మల్లికార్జున్, కోవ విజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిన్నింగ్ మిల్లులు, ప్రైవేటు వ్యాపారులు సిండికేట్‌గా మారి తూకాల్లో మోసాలు, తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పత్తికి మద్దతు ధర కల్పించాలని, అక్రమాలకు పాల్పడుతున్న వ్యాపారులు, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

బూరుగూడలో బెల్ట్ షాపులు మూసివేయాలి!

వుదయం నవంబర్ 09,కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా



ఆసిఫాబాద్ మండలం బూరుగూడ గ్రామంలో బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామంలోని వీధి వీధికీ బెల్ట్ షాపులు వెలుస్తుండటంతో యువత మద్యానికి అలవాటు పడి చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పాఠశాలల పరిసరాల్లోనే మద్యం విక్రయాలు జరుగుతుండటంతో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును, గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. బెల్ట్ షాపులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అక్రమ మద్యం విక్రయాలను అరికట్టి వాటిని వెంటనే మూసివేయాలని అధికారులను డిమాండ్ చేశారు.

కొనుగోళ్లు ప్రారంభించాలి.. లేదంటే బేల మార్కెట్‌ను ముట్టడిస్తాం!

మాజీ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, నవంబర్ 9



బేల వ్యవసాయ మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలని, లేదంటే రైతులతో కలిసి మార్కెట్‌ను ముట్టడిస్తామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న హెచ్చరించారు. వచ్చే సోమవారం లోగా సీసీఐతో పాటు ప్రైవేట్ వ్యాపారులు కొనుగోళ్లు చేపట్టాలని, అప్పటికీ స్పందించకపోతే రైతులతో కలిసి భారీ ఆందోళనకు దిగుతామని స్పష్టం చేశారు. సోమవారం బేల మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మార్కెట్ ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు సీసీఐ, ప్రైవేట్ వ్యాపారులు పత్తి కొనుగోళ్లు ప్రారంభించకపోవడం దారుణమన్నారు. పంట చేతికొచ్చి విక్రయించుకునేందుకు రైతులు సిద్ధంగా ఉన్నా కొనుగోళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి పత్తి దిగుబడులు గణనీయంగా తగ్గాయని రామన్న పేర్కొన్నారు. సాధారణంగా ఎకరానికి పది క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా.. ప్రస్తుతం ఒకటి, రెండు క్వింటాళ్లు మాత్రమే వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దిగుబడులు తగ్గి ఆర్థికంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో పంట నష్టపరిహారం అందిస్తామని హామీ ఇచ్చిన బీజేపీ ప్రజాప్రతినిధులు ఇప్పటివరకు పరిహారం అందించలేదని విమర్శించారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు రైతుల సమస్యలపై దృష్టి సారించడం లేదన్నారు. విదేశీ పత్తి దిగుమతులపై సుంకాలు ఎత్తివేయడం వల్ల దేశీయ పత్తి రైతులకు నష్టం జరుగుతోందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలపై వెంటనే స్పందించాలని, వచ్చే సోమవారం లోగా బేల మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లు ప్రారంభం కావాలని జోగు రామన్న డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి మార్కెట్‌ను ముట్టడించి భారీ ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రౌతు మనోహర్, సతీష్ పవర్, దేవన్న, మస్కి తేజరావు, విప్పిన్, మంగేష్, దైవన్న, మురళి, ఎం.డి. అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

కామారెడ్డి, నవంబర్ 9 (వుదయం ప్రతినిధి):-

రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, పిల్లలు, దివ్యాంగులు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో 03.12.2026న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరము హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల సందర్భంగా దివ్యాంగుల (వికలాంగుల) అభ్యున్నతికి, సాధికారతకు విశేష కృషి చేసిన ఉత్తమ వ్యక్తులు (ఇండివిడ్యువల్స్) సంస్థలకు రాష్ట్ర స్థాయి అవార్డులను ప్రధానం చేసి సత్కరించనున్నారు. కామారెడ్డి జిల్లాలోని అర్హులైన వికలాంగులు, సేవకులు, స్వచ్ఛంద సంస్థల నుండి ఈ రాష్ట్ర స్థాయి పురస్కారాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు విధానం, ఈ అవార్డులకు సంబంధించిన దరఖాస్తు నమూనా పూర్తి మార్గదర్శకాలను అధికారిక వెబ్‌సైట్ https://depwdsctgp.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు అని చెప్పారు. కామారెడ్డి జిల్లాలోని అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నిర్దేశిత గడువులోగా 16-11-2026 లోపు తమ దరఖాస్తులను తగిన ధ్రువీకరణ పత్రాలతో జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయానికి రూమ్ నెంబర్ 31 నందు అందజేయాలని కోరారు.

లబ్ధిదారులకు సంక్షేమ పథకాల చెక్కుల పంపిణీ

లక్షెట్టిపేట, నవంబర్ 9 (వుదయం న్యూస్):



లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలోని జెడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం లక్షెట్టిపేట, దండేపల్లి మండలాలకు చెందిన లబ్దిదారులకు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 157 మంది లబ్దిదారులకు రూ.56,56,150 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, మరో 67 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద రూ.67,07,772 విలువైన చెక్కులను అందజేశారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అండగా నిలుస్తున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మాజీ డీసీసీ అధ్యక్షురాలు సురేఖ, మున్సిపల్ చైర్ పర్సన్ దొంత అంజలి నరసయ్య, లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు నలిమెల రాజు, పట్టణ అధ్యక్షులు సయ్యద్ షాహిద్ అలీ, సింగిల్ విండో చైర్మన్ చల్లా నాగభూషణం, మంచిర్యాల జిల్లా ఆర్. జి. పి. ఆర్. ఎస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, జిల్లా ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీను, మాజీ పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నవాబ్ ఖాన్, కోఆప్షన్ మెంబర్ తైసీన్ హాజీ, నాయకులు చిన్నా రమేష్, సురేష్ నాయక్, కార్యకర్తలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.


కొత్త చేయూత పింఛన్ల దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

ఎంపీడీఓలకు అడిషనల్ కలెక్టర్ ఆదేశాలు

కామారెడ్డి, నవంబర్ 9 (వుదయం ప్రతినిధి):-

కొత్త చేయూత పింఛన్ల మంజూరుకు సంబంధించి వివిధ అధికారుల లాగిన్‌లలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ విక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా కొత్త చేయూత పింఛన్లకు సంబంధించి డీపీఓ లాగిన్‌లలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ నవంబర్ 9వ తేదీనే తప్పనిసరిగా పరిష్కరించాలని, ఎంపీడీఓల లాగిన్‌లలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ నవంబర్ 10వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. దరఖాస్తుల పరిశీలనలో ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అనర్హులైన ఒక్కరికి కూడా పింఛను మంజూరు చేయరాదని, అదే సమయంలో అర్హత కలిగిన ఒక్క లబ్ధిదారుడు కూడా పింఛను పొందే అవకాశాన్ని కోల్పోకూడదని తెలిపారు.

ప్రతి దరఖాస్తును ప్రభుత్వ మార్గదర్శకాలు, అర్హత నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. నిజంగా అర్హత కలిగి ఉండి, సదరం ధ్రువీకరణ పత్రం వంటి తప్పనిసరి పత్రాలు అందుబాటులో లేని సందర్భాల్లో మాత్రమే సంబంధిత దరఖాస్తులను ఎంపీడీఓల లాగిన్‌లలో పెండింగ్‌లో ఉంచాలని సూచించారు. మిగిలిన అన్ని దరఖాస్తులను అర్హత, అనర్హత ఆధారంగా వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిశీలన, పరిష్కార ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, నిర్దేశించిన గడువులోగా పెండింగ్ దరఖాస్తులన్నింటినీ క్లియర్ చేసే విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని ఎంపీడీఓలకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



జాతీయ స్థాయి ఆల్ ఇండియా యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లో సత్తా చాటిన ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల విద్యార్థి

కామారెడ్డి, నవంబర్ 9 (వుదయం ప్రతినిధి):-



రాజస్థాన్ జైసల్మేర్ వేదికగా నిర్వహించిన ప్రతిష్టాత్మక 'ఆల్ ఇండియా యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్' డెసర్ట్ సఫారీ క్యాంపులో కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన ఎన్ సీ సి కేడెట్ తృతీయ సంవత్సరం బిఎస్సి ఎంపీసీఎస్ పి.ధనుష్ అసాధారణ ప్రతిభ కనబరిచి, శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. పది రోజుల పాటు సాగిన ఈ జాతీయ శిక్షణ శిబిరంలో దేశ విదేశాల నుంచి కేడెట్లు పాల్గొన్నారు. క్యాంపులో భాగంగా డెసర్ట్, క్యామెల్ సఫారీ వంటి సాహస క్రీడలతో పాటు, వివిధ ప్రాంతాల సంస్కృతుల మార్పిడి కార్యక్రమాలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించే ప్రత్యేక శిక్షణ పొందారు. అంతేకాకుండా, జైసల్మేర్ చారిత్రక కట్టడాలు, దేశ సరిహద్దు ప్రాంతాలను సందర్శించడం ద్వారా మన రక్షణ వ్యవస్థ పని తీరుపై, 'భిన్నత్వంలో ఏకత్వం' భావనపై సంపూర్ణ అవగాహన సాధించారు. ఈ అంతర్జాతీయ స్థాయి శిబిరంలో మన దేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని, చరిత్రను ఇతర దేశాల ప్రతినిధులకు వివరించడం ఎంతో గర్వకారణమని ధనుష్ తెలిపారు. జాతీయ స్థాయిలో కళాశాల కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేసిన విద్యార్థి ధనుష్‌ను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయ్ కుమార్, ఎన్ సీ సీ కోఆర్డినేటర్ లెఫ్టినెంట్ డాక్టర్ ఎ. సుధాకర్ ఘనంగా సన్మానించి అభినందించారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. కళాశాలకు చెందిన ఎన్సీసీ విద్యార్థి ధనుష్ జాతీయ స్థాయి వేదికపై ఉత్తమ ప్రతిభ కనబరచడం కళాశాలకే కాదు, ఉమ్మడి జిల్లాకే గర్వకారణం. చదువుతో పాటు ఇలాంటి సాహసవంతమైన, దేశభక్తిని చాటే కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలి. భావిత రాలకు ధనుష్ ఒక ఆదర్శం. క్రమశిక్షణ, అంకితభావం ఉంటే ఏ రంగంలోనైనా విజయాలు సాధించవచ్చని ధనుష్ నిరూపించాడు" అని కొనియాడారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ కుమార్ తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. వాంకిడి మండలం దాబా గ్రామానికి చెందిన కొమురం కిశహద్రి తాను 30 సంవత్సరాల నుండి సాగు చేస్తున్న పోడ భూమిని తన పేరిట పట్టా చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం ఈదులవాడ గ్రామపంచాయతీ పరిధిలోని సింగారావుపేట గ్రామ ప్రజలు తమ గ్రామానికి శాశ్వత రహదారిని నిర్మించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ మండలం కొత్త సార్సాల గ్రామానికి చెందిన రైతులు తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం బూరు గూడ గ్రామానికి చెందిన ప్రజలు తమ గ్రామంలో పాఠశాల ఎదురుగా గల బెల్ట్ షాపును తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తిర్యాని మండలం మంగి పంచాయతీ పరిధిలోని శ్రీరాంపూర్ గూడ కు చెందిన మడావి రోజా తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన సాగాల చిన్నుబాయి గ్రామ శివారులో గతంలో తన కుమారుడి పేరిట గల పట్టా భూమిని తన పేరిట విరాట్ పట్టా చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

కొండగట్టు చందనోత్సవానికి మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆహ్వానం

మల్యాల మండలం నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)



జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయంలో నవంబర్ 15 వ తేది నుంచి 20వ తేది వరకు నిర్వహించే చందనోత్సాదన, మహా సంప్రోక్షణ కార్యక్రమాలకు , సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్ కి చొప్పదండి MLA మేడిపల్లి సత్యం సాలువతో సత్కరించి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ ఈఓ అంజనారెడ్డి , మల్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ , ముత్యంపేట సర్పంచ్ ఆదిరెడ్డి , కాంగ్రెస్ నాయకులు ,అధికారులు పాల్గొన్నారు.

వడ్డీ రహిత రుణాలతో పేద మధ్యతరగతి వ్యాపారులకు చేయూత

- చిన్న వ్యాపారాల అభివృద్ధే లక్ష్యం
- సేవా మ్యాక్స్ మైక్రో ఫైనాన్స్

కోరుట్ల నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)



సమాజంలోని పేద మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు చిన్నచిన్న వ్యాపారాలు నిర్వహించుకునే వారికి ఆర్థిక సహాయం అందించడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని సేవామ్యాక్స్ మైక్రో ఫైనాన్స్ ప్రతినిధులు తెలిపారు ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వడ్డీ రహిత ఆర్థిక సహకారం ద్వారా ప్రజలు స్వయం ఉపాధి పొందుతూ తమ కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలని ఆకాంక్షించారు సేవా మ్యాక్స్ సంస్థ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ తో పాటు ఇతర ప్రాంతాల్లోనూ తన సేవలను విస్తరిస్తోందని ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఆరు బ్రాంచీలు ఉన్నాయని ప్రతినిధులు వివరించారు తెలంగాణ కర్ణాటక ప్రాంతాల్లో సుమారు 1.25 లక్షల మంది సభ్యులు ఉన్నారని ప్రతి నెలా కోట్లాది రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయని వెల్లడించారు నిజామాబాద్ బ్రాంచ్ సంస్థలో అతిపెద్ద బ్రాంచ్‌గా కొనసాగుతోందని అక్కడ ప్రతిరోజూ సుమారు కోటి రూపాయల వరకు కలెక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు

వడ్డీకి బదులుగా నామమాత్రపు సర్వీస్ ఛార్జీ

సంస్థ ద్వారా చిన్న వ్యాపారులు తోపుడు బండ్ల వ్యాపారులు చిరు వ్యాపారులు పాన్ షాపులు జ్యూస్ సెంటర్లు తదితర వ్యాపారాలు నిర్వహించే వారికి రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు రుణాలను 8 వాయిదాల పద్ధతిలో తిరిగి చెల్లించే విధానం అమలులో ఉందని పేర్కొన్నారు లక్ష రూపాయల రుణానికి 6 నెలల కాలానికి 4 వెల రూపాయల సర్వీస్ ఛార్జీ మాత్రమే తీసుకుంటామని 3 నెలల్లోనే రుణం చెల్లిస్తే 2 వేల రూపాయలు మాత్రమే వసూలు చేస్తామని వివరించారు ఈ సర్వీస్ ఛార్జీని సంస్థ నిర్వహణ ఖర్చులు సిబ్బంది జీతాలు కార్యాలయ నిర్వహణ వంటి అవసరాల కోసమే తీసుకుంటామని ప్రతినిధులు స్పష్టం చేశారు వడ్డీ లేకుండా పేద ప్రజలకు రుణాలు అందించి వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంతో పాటు చిన్నచిన్న వ్యాపారాలను అభివృద్ధి చేసుకునేందుకు సహకరించడమే సేవా మ్యాక్స్ సంస్థ ముఖ్య ఉద్దేశమని తెలిపారు మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనల ప్రకారం అవసరంలో ఉన్నవారికి రుణ సహాయం అందించి తిరిగి అదనపు లాభం ఆశించకుండా ఇచ్చిన మొత్తాన్ని మాత్రమే స్వీకరించడం ద్వారా దైవ ప్రసన్నత పొందవచ్చని వారు పేర్కొన్నారు పేద ప్రజల అవసరాలను గుర్తించి వడ్డీ భారం లేకుండా ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి జీవితాల్లో మార్పు తీసుకురావడమే తమ సంస్థ ఆశయమని సేవామ్యాక్స్ ప్రతినిధులు వెల్లడించారు.



దీపావళి వేడుకల్లో బండారి సతీష్ సందడి!

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, నవంబర్ 9 :

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ పట్టణంలో నిర్వహించిన పలు పూజా కార్యక్రమాల్లో మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్ పాల్గొన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన పూజా కార్యక్రమాలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు, ప్రజలను కలుసుకుని దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ ప్రతి ఇంటా వెలుగులు నింపాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యత, సోదర భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.



మందమర్రి ఏరియాలో సింగరేణి కంపెనీ స్థాయి క్రికెట్ పోటీలు

మంచిర్యాల/ రామకృష్ణాపూర్/నవంబర్ 09(వుదయం ప్రతినిధి)

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో 2026-27 సంవత్సరానికి సంబంధించి కంపెనీ స్థాయి క్రికెట్ పోటీలను మందమర్రి ఏరియాలో నిర్వహించనున్నారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ఆధ్వర్యంలో నవంబర్ 11, 12, 13 తేదీల్లో ఈ పోటీలు జరగనున్నాయి. రామకృష్ణాపూర్‌లోని ఠాగూర్ స్టేడియంతో పాటు మందమర్రిలోని సింగరేణి హైస్కూల్ మైదానంలో క్రికెట్ పోటీలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పోటీల్లో సింగరేణి సంస్థకు చెందిన అన్ని ఏరియాల క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. సంస్థలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి డీజీఎం (పర్సనల్) సురేందర్ తెలిపారు. క్రీడాకారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన కోరారు..



ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, నవంబర్ 9 :

ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి 57వ జన్మదిన వేడుకలు ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు కేఆర్‌కే కాలనీలోని వృద్ధాశ్రమంలో వృద్ధులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకొని పండ్లు పంపిణీ చేశారు. డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ నరేశ్ జాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో నరేశ్ జాదవ్ మాట్లాడుతూ.. సామాన్య కుటుంబం నుంచి అంచెలంచెలుగా ఎదిగి ముఖ్యమంత్రి స్థాయికి చేరిన రేవంత్‌రెడ్డి ప్రజాసేవకు అంకితమయ్యారని పేర్కొన్నారు. అనంతరం వృద్ధాశ్రమంలో వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. వృద్ధుల ఆశీస్సులు తీసుకున్నారు.

కార్యక్రమాల్లో మాజీ ఎంపీ సోయం బాపురావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఆత్మ చైర్మన్ గిమ్మ సంతోష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం

- సాగునీరు.. నాణ్యమైన విద్యుత్తు.. మద్దతు ధరే లక్ష్యం
- ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రత్యేక చర్యలు
- పేదల భూములకు అన్యాయం జరగనివ్వను
- త్వరలోనే మర్రిపల్లి ప్రాజెక్టు పనులు పూర్తి
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నవంబర్ 09 (వుదయం ప్రతినిధి) :



రైతును రాజుగా చూడాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు, రైతులకు సాగునీరు, నాణ్యమైన విద్యుత్తు, నాణ్యమైన విత్తనాలు, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సోమవారం వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని, మారుపాక గ్రామంలో వ్యవసాయ గోదామును ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో రైతు సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులు, ధాన్యం కొనుగోళ్లు, గ్రామీణాభివృద్ధి, భూసమస్యలపై ఆయన మాట్లాడుతూ గతంలో రైతులు పండించిన ధాన్యానికి సరైన ధర లభించక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో 2006లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం క్వింటాల్‌కు రూ.2,400కు పైగా కనీస మద్దతు ధర లభిస్తోందని, రైతులకు నష్టం జరగకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందన్నారు. బహిరంగ మార్కెట్‌లో మద్దతు ధర కంటే ఎక్కువ ధర వస్తే అక్కడ విక్రయించుకోవచ్చని, లేదంటే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు.

పేదల భూముల జోలికొస్తే సహించేది లేదు..

మర్రిపల్లి గ్రామ భూముల వ్యవహారంలో కొందరు కావాలనే రాజకీయాలు చేస్తున్నారని ఆది శ్రీనివాస్ అన్నారు, పేదలకు అన్యాయం జరగనివ్వబోనని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. 2015, 2016 సంవత్సరాల్లో అప్పటి ప్రభుత్వం సేకరించిన భూముల్లో ఇప్పటికే సుమారు 40 ఎకరాలు వివిధ ప్రభుత్వ అవసరాలకు కేటాయించినట్లు వివరించారు. భూముల వ్యవహారాన్ని పారదర్శకంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేస్తానని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

మర్రిపల్లి చెరువుకు మహర్దశ...

గత పదేళ్లలో మర్రిపల్లి చెరువు అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం చెరువు పనులు పూర్తి చేసి రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తోందన్నారు. రైతులకు మేలు చేసే పనులకు కొందరు అడ్డంకులు సృష్టించడం సరికాదని, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలని కోరారు. త్వరలోనే మర్రిపల్లి ప్రాజెక్టు పనులు పూర్తి చేసి ఈ ప్రాంత రైతులకు సాగునీటి సౌకర్యం కల్పిస్తామని స్పష్టం చేశారు. అలాగే వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణుల సూచనల మేరకు అధిక దిగుబడులు, మార్కెట్‌లో మంచి ధర లభించే ఏడు రకాల సన్నవడ్ల సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. సన్నవడ్లు పండించిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందించడం ద్వారా కనీస మద్దతు ధరతో పాటు అదనపు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. రైతులకు లో-వోల్టేజీ సమస్యలు లేకుండా నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు వేములవాడ నియోజకవర్గంలో 19 నూతన విద్యుత్తు ఉపకేంద్రాలను మంజూరు చేయించామని వెల్లడించారు. 33/11 కేవీ, 132/33 కేవీ విద్యుత్తు వ్యవస్థలను బలోపేతం చేస్తూ వ్యవసాయ మోటార్లకు నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి ప్రాజెక్టుల్లోకి గత ఏడాదితో పోలిస్తే తక్కువగా నీరు చేరిందని తెలిపారు. గత ఏడాది సుమారు 400 టీఎంసీలకు పైగా నీరు చేరగా, ఈ ఏడాది 200 టీఎంసీలకు పైగా మాత్రమే చేరిందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడిన పరిస్థితులను రాజకీయ కోణంలో చూడటం సరికాదని, రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని వివరించారు. గోదావరి జలాలను ఎగువ ప్రాంతాలకు తరలించి సాగునీటి అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మేడిగడ్డ బ్యారేజీ సమస్యలు, నీటి నిల్వ పరిమితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నామని తెలిపారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల ద్వారా నీటిని వినియోగించుకోవడంతోపాటు దుమ్ముగూడెం వద్ద ఇసుక సంచులతో నీటిని నిల్వ చేసి సాగుకు ఉపయోగించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. అంతేకాకుండా జిల్లాకు మంజూరైన రైతు విజ్ఞాన కేంద్రం వేములవాడ ప్రాంతానికి రావడం సంతోషకరమన్నారు. సుమారు 40 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ఈ కేంద్రం ద్వారా రైతులకు భూసార పరీక్షలు, పంటల ఎంపిక, నాణ్యమైన విత్తనాలు, అధిక దిగుబడులపై శాస్త్రీయ సూచనలు అందుతాయని తెలిపారు. రైతులకు సాగునీటి వసతులు, నాణ్యమైన విద్యుత్తు, గిట్టుబాటు ధర, వ్యవసాయ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు.

ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు

పెద్దపల్లి, నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)




బిర్సా ముండా జయంతి వేడుకలను పురస్కరించుకుని పెద్దపల్లిలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అరుణ్ రామ్‌జా ముఖ్య అతిథులుగా హాజరై బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరుణ్ రామ్‌జా మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతి, సాధికారత, హక్కుల పరిరక్షణ కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

గిరిజన మహిళ ద్రౌపది ముర్మును దేశ అత్యున్నత రాజ్యాంగ పదవైన రాష్ట్రపతి స్థానంలో నిలబెట్టడం గిరిజన సమాజానికి బీజేపీ ఇస్తున్న గౌరవం, ప్రాధాన్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధి, ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణకు బీజేపీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా కన్వీనర్ రమేష్ నాయక్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. గిరిజనులకు న్యాయం జరిగే వరకు ఎస్టీ మోర్చా నాయకులు ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ నాయక్, పలువురు బీజేపీ నాయకులు, ఎస్టీ మోర్చా కార్యకర్తలు, గిరిజన నాయకులు పాల్గొన్నారు. భగవాన్ శ్రీ బిర్సా ముండా ఆశయాలను ఆదర్శంగా తీసుకుని గిరిజన సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

కొండగట్టు చందనోత్సవ నిర్వహణ పోస్టర్ ని ఆవిష్కరించిన మేడిపల్లి సత్యం

మల్యాల మండలం నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)



జగిత్యాల జిల్లా మల్యాల మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో మహా సంప్రోక్షణ నిర్వాహన పోస్టర్ ను చొప్పదండి MLA మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు. 60 సంవత్సరాలకు ఒకసారి మూల విరాట్ కు ఆగమశాస్త్ర సంప్రదాయాల ప్రకారం పేరుకుపోయిన చందనాన్ని తొలగించి ప్రత్యేక పూజలు, యాగాలు, మహా సంప్రోక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అనంతరం వృద్ధులు, వికలాంగుల సౌకర్యం కోసం గుట్ట కింద నుండి ఆలయం వరకు ఏర్పాటు చేసిన బ్యాటరీ వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ అంజనా రెడ్డి , అర్చకులు ,మల్యాల సీఐ రాజ్ కుమార్ , అధికారులు , మల్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్
- ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన ఏవో

పెద్దపల్లి, నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పాలకుర్తి మండలం పుట్నూరు గ్రామానికి చెందిన మేరుగు.లచ్చయ్య సర్వే నెంబర్లు 316/ఈ లో 26 గుంటల భూమి, సర్వేనెంబర్ 430లో 6గుంటల భూమి, సర్వే నెంబర్ 434/A లో 6గుంటల భూమి పాసు పుస్తకంలో నమోదు చేయాలని కొరకు దరఖాస్తు చేసుకోగా తాసిల్దార్ పాలకుర్తి కు రాస్తూ పరిశీలించాలని ఏవో తెలిపారు.

ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన కర్రే.భాగ్యలక్ష్మి తనకు గృహ జ్యోతి పథకంలో 200 యూనిట్ల విద్యుత్ సబ్సిడీ అమలు కావడంలేదని దరఖాస్తు చేసుకోగా ఓదెల ఎంపీడీవోకు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎలిగేడు మండలం లోకాపేట గ్రామానికి చెందిన పాపని.అనూష తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హోసింగ్ కు రాస్తూ పరిశీలించాలని ఏవో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ హెచ్.విభాగ పర్యవేక్షకులు ఈశ్వర్ , సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



గ్రీవెన్స్ డే

- ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

జగిత్యాల నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా తేదీ 9 11 2026 సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.



ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 32

జగిత్యాల నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)

ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. మొత్తం 32 ఫిర్యాదులు వినతులు అందాయని వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో పాటు దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్ ప్రసూనాంబ డిఆర్ఓ కెవై ప్రసాద్ ఆర్డీవో లు మధు సూదన్ జీవాకర్ రెడ్డి నరసింహా రావు జిల్లా అధికారులు వివిధ శాఖల అధికారులు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ సేవ కార్యక్రమం

కోరుట్ల నవంబర్ 08 (వుదయం ప్రతినిధి)

సనాతన ధర్మ ప్రచార సమితి వారి అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద వితరణ సేవ కమిటీ ఆధ్వర్యంలో 7వ వార్డు లోని అర్బన్ కాలనీ లో ఉన్న వెంకటేశ్వర ఆలయం శివాలయం ఆవరణలో ఆదివారం ఆశ్వీయుజ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ సేవ భక్తిశ్రద్ధలతో విజయవంతంగా జరిగింది స్థానిక వార్డు కౌన్సిలర్ గుగులావత్ శ్రీకాంత్ ముఖ్య అతిథిగా విచ్చేసి పురోహితులు మనోజ్ కుమార్ చారి వైదిక నిర్వహణలో ముందుగా సామూహిక గోపూజ తదుపరి అన్నపూర్ణ మాత పూజ సంప్రదాయబద్ధంగా నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టగా సుమారు 850 మంది అన్నప్రసాదాన్ని స్వీకరించారు కోరుట్ల పట్టణంలో ప్రతి అమావాస్య నాడు పితృదేవతల ప్రీత్యర్థం లోకకల్యాణం కోసం అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ వాట్సాప్ గ్రూప్ సభ్యుల సహకారంతో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో గత 16 నెలలుగా నిరంతరాయంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్ ప్రధాన కార్యదర్శి బట్టు హరిక్రిష్ణ కోశాధికారి రేగుంట రాజారాం అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద వితరణ సేవ ప్రోగ్రాం కమిటీ చైర్మన్ వనపర్తి చంద్ర మోహన్ కన్వీనర్ గంప శివ కుమార్ కోశాధికారి మంచాల రమేష్ అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద సేవ కమిటీ సభ్యులు పల్లెర్ల మహేందర్ ఆలయ కమిటీ అధ్యక్షులు చిలువేరి అర్జున్ ఉపాధ్యక్షులు పిట్ట రమేష్ కార్యదర్శి ఉషాకోల విజయ్ స్థానిక వార్డు నాయకులు గుద్దెటి రాజేందర్ ఆధ్యాత్మిక సేవకులు రాచమడుగు శ్రీనివాస్ రావు పడాల వెంకటేశ్వర్ రావు కోటగిరి మహేష్ ముక్క దామోదర్ కొత్త గణేష్ ఆడెపు నరేష్ తాటికొండ కృష్ణ ప్రహ్లాద్ వనపర్తి రమ్య తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమాల గడ్డపై సీఎం రేవంత్ జన్మదిన వేడుకలు!

ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీలో కేక్ కట్.. విద్యార్థి నాయకుల సంబరాలు

ముత్తారం నవంబర్ 09(వుదయం ప్రతినిధి):

ఉద్యమాలకు ఊపిరిపోసిన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆదివారం ముత్తారం మండలానికి చెందిన ఉస్మానియా విద్యార్థి నాయకులు రామంచ దేవేందర్, మంథని రవీందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు.కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు సీఎం జన్మదిన వేడుకలను నిర్వహిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఆర్ట్స్ కళాశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు వనగండ్ల విజయ్ కుమార్,మల్లెపాక రాజు,ఎర్ర స్వామి,కాంగ్రెస్ పార్టీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

జిల్లా కలెక్టర్‌ను కోరిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ని వారి ఛాంబర్లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వానాకాలం వరి పంట కోత దశకు చేరుకుందని జగిత్యాల నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే వరి కోతలు ప్రారంభమయ్యాయని తెలిపారు రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించే క్రమంలో మధ్యవర్తులను ఆశ్రయించి మోసపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు సంబంధిత అధికారులతో మాట్లాడి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసే సీట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్ లు పంపిణీ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జగిత్యాల నియోజకవర్గ ప్రజలు పక్షాన పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని దేశంలో ఎక్కడాలేని విధంగా 21వేల కోట్ల రుణ మాఫీ రైతులకు ఏక కాలంలో అమలు చేయటం జరిగిందని దేశంలో ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం మాత్రమేనని 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత బస్సు రైతు భరోసా రేషన్ కార్డులు పంపిణీ ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాక్స్ చైర్మెన్ లు సర్పంచులు కౌన్సిలర్ లు జిల్లా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యవర్గ సభ్యులు జగిత్యాల నియోజకవర్గ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి

- జూపాక శ్రీనివాస్ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి
- ఉద్యోగులకు సంఘీభావం

పెద్దపల్లి,.నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజారోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న 17,000 మంది జాతీయ ఆరోగ్య మిషన్ (NHM) ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మెకు సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. సమ్మె శిబిరాన్ని సందర్శించి ఉద్యోగులకు సంఘీభావం తెలిపిన పార్టీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్. ఈ సందర్భంగా జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో NHM ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. వైద్యులు, స్టాఫ్ నర్సులు, ANMలు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, ఇతర వైద్య సిబ్బంది అనేక సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో, ఉద్యోగ భద్రత లేకుండా విధులు నిర్వహించడం దుర్మార్గమని విమర్శించారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ NHM ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్న ఉద్యోగులకు కనీస ఉద్యోగ భద్రత, వేతన భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. NHM ఉద్యోగుల ప్రధాన డిమాండ్లైన 17,000 మంది ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం, సమాన పనికి సమాన వేతనం అమలు చేయడం, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, సెలవులు, ఇతర సర్వీస్ ప్రయోజనాలు కల్పించడం, ఉద్యోగ భద్రత కల్పించడం, ఆరోగ్య బీమా, జీవిత బీమా, కటుంబ ఆరోగ్య రక్షణ, ESI, EPF సౌకర్యాలు కల్పించడం వంటి డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఇంకా పార్టీ జిల్లా నాయకులు AIUKS అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్మడి వెంకన్న TUCI జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి చంద్రయ్య POW ప్రగతి శీల మహిళ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు కోడిపుంజుల లక్ష్మి TUCI జిల్లా సహాయ కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్ లు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై నిర్లక్ష్య వైఖరి విడనాడి NHM జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులతో చర్చలు జరిపి సమ్మెను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.





నిరుపేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు

జగిత్యాల నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల పావని కంటి ఆసుపత్రిలో ఆపి రోటరీ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 10 మంది నిరుపేదలకు ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శస్త్ర చికిత్సలు చేయించుకున్న నిరుపేదలకు ఉచితంగా కంటి అద్దాలు మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ నాయకులు సమీండ్ల శ్రీనివాస్ ఆసుపత్రి సిబ్బంది నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మొదటి వెలమ కార్పొరేషన్ చైర్మన్ గా జువ్వాడి నర్సింగరావు

జువ్వాడి నర్సింగరావును గజమాలతో సన్మానించిన తిరుమల గంగాధర్

కోరుట్ల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర మొదటి వెలమ కార్పొరేషన్ చైర్మన్ గా జువ్వాడి నర్సింగరావు శనివారం ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా జూపల్లి బాలమ్మ వెలమ కన్వెన్షన్ హాకీంపేట్ లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా జువ్వాడి నర్సింగరావు ని హృదయపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన శాలువా కప్పి గజమాల తొ సన్మానించిన కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ముందుగా మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు చిత్రపటానికి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్ నాయకులు చిట్మిల్లి రంజిత్ గుప్తా దండవేణి వెంకటేష్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

పెద్దపల్లి, నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)


విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించే తత్వం, పరిశీలనా శక్తిని పెంపొందించడమే లక్ష్యంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్–2026 వాల్ పోస్టర్‌ను సోమవారం ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రామ్‌రెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీధర్, సురేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా నిత్యజీవితంలోని అంశాలను శాస్త్రీయ దృక్పథంతో విశ్లేషించాలని సూచించారు. మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ హేతుబద్ధమైన ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ పరీక్షలో భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జనరల్ సెక్రటరీ జనగామ శ్రీవిష్ణు, జిల్లా ఉపాధ్యక్షుడు అరెల్లి లక్ష్మణ్, కార్యదర్శులు కె. లక్ష్మణ్, తీట్ల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

అదనపు పని భారం తగ్గించాలి

ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్ల ఆరోగ్యాన్ని కాపాడాలని వినతి

డిపో మేనేజర్ జ్ఞానేశ్వర్‌కు యూనియన్ నాయకుల వినతిపత్రం

మంథని, నవంబరు 9 (వుదయం ప్రతినిధి):



ఆర్టీసీ కార్మికులపై అదనపు పని భారం తగ్గించి, డ్రైవర్లు, కండక్టర్ల ఆరోగ్యాన్ని కాపాడాలని తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం మంథని ఆర్టీసీ డిపో మేనేజర్ జ్ఞానేశ్వర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఇటీవల సవరించిన సర్వీస్ రూట్ కారణంగా డ్రైవర్లు, కండక్టర్లపై సుమారు 50 కిలోమీటర్ల మేర అదనపు పని భారం పడుతోందని యూనియన్ నాయకులు తెలిపారు. ఇప్పటికే విధి నిర్వహణలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్న కార్మికులకు అదనపు పని భారం వల్ల అలసటతో పాటు అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

మొట్టమొదటి వెలమ కార్పొరేషన్ చైర్మన్గా జువ్వాడి నర్సింగరావు

జువ్వాడి నర్సింగరావు అభినందించిన .ఎమ్మెల్యే సంజయ్

కోరుట్ల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి)

మొట్టమొదటి వెలమ కార్పొరేషన్ చైర్మన్ గా జువ్వాడి నర్సింగరావు శనివారం ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా జూపల్లి బాలమ్మ వెలమ కన్వెన్షన్ హాకీంపేట్ లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా జువ్వాడి నర్సింగరావు ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అంతకు ముందు మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు చిత్రపటానికి నివాళులర్పించారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు కుటుంబంతో తనకు మొదటి నుంచి మంచి అనుబంధం ఉందని వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ మాజీ రాజ్య సభ సభ్యులు కెవిపి రామచందర్ రావు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య జువ్వాడి కృష్ణ రావు లతో కలిసి పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జువ్వాడి భవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి పండ్లు ఫలాలు స్వీట్లు పంపిణీ
- పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్

కోరుట్ల నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కోరుట్ల పట్టణంలోని జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు ఇటిక్యాల వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులు బియ్యం పంపిణీ చేశారు ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పేదల బాధలు తీర్చేందుకు అంకిత భావంతో కృషి చేస్తున్నారని గతంలో కనీ వినీ ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ రావు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణాన్ని అభివృద్ధి పథంలో పయనింపచేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్ లు పంపిణీ చేసిన చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర వెలమ కార్పొరేషన్ తొలి చైర్మన్ గా జువ్వాడి నర్సింగరావు ప్రమాణ స్వీకారం

నర్సింగరావు ను ప్రెస్ క్లబ్ తరపున శాలువా తో సత్కారించి అభినందనలు తెలిపిన పాత్రికేయులు

కోరుట్ల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ తొలి చైర్మన్‌గా జువ్వాడి నర్సింగరావు ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టారు శనివారం హైదరాబాద్‌లోని మైత్రీవనంలో మంత్రుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు అనంతరం హకీంపేటలోని కన్వెన్షన్ హాల్‌లో జువ్వాడి నర్సింగరావు గౌరవార్థం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈకార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గానికి చెందిన పాత్రికేయులు ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు వెలమ సంఘం ప్రతినిధులు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్ తో పాటు పాత్రికేయులు గోడికె రాజు సాల్వాజీ రాజా రమేష్ సాజిద్ ఆలీ గజం శంకర్ చెట్పల్లి లక్ష్మణ్ ఇందూరి నరేష్ పిన్నంశెట్టి శ్రీధర్ జువ్వాజి గంగాధర్ తదితరులు జువ్వాడి నర్సింగరావును మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ తరపున ఆయనకు శాలువా కప్పి సన్మానించిన అనంతరం జువ్వాడి నర్సింగరావు చిత్రపటాన్ని అందజేసి అభినందనలు తెలిపారు



స్వేరో ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



పోస్టర్లను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, నవంబర్ 9: వుదయం ప్రతినిధి

ఈ నెల 22న హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించనున్న స్వేరో ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. సోమవారం మంథని పట్టణంలోని రాజగృహాలో నిర్వాహకులతో కలిసి సమ్మేళనం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమ్మేళనానికి మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. నియోజకవర్గంలోని స్వేరోస్, అనుబంధ సంఘాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు.

'నాలా' పేరుతో రియల్టర్ల మాయాజాలం

- అనుమతులు లేని ప్లాట్లతో ప్రజలకు టోకరా
- ప్రజావాణిలో మాజీ ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు బండారి సునీల్ గౌడ్ వినతి

పెద్దపల్లి, నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)

పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ 2వ వార్డు,రాజీవ్ రహదారిని ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 518/4, 519లలో డీటీసీపీ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న అక్రమ వెంచర్‌ను తక్షణమే నిలిపివేయాలని,అమాయక ప్రజలను మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎన్ఎస్‌యూఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బండారి సునీల్ గౌడ్ జిల్లా కలెక్టర్‌ను కోరారు.సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన కలెక్టరేట్ పరిపాలన అధికారికి లిఖితపూర్వక వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సునీల్ గౌడ్ మాట్లాడుతూ సదరు సర్వే నెంబర్లలోని భూములు భూభారతి పోర్టల్‌లో ఇప్పటికీ వ్యవసాయ భూములుగానే నమోదై ఉన్నాయని,కేవలం నాలా ప్రక్రియ నడుస్తుండగానే కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు,భూ యజమానులు డీటీసీపీ లేదా మున్సిపాలిటీ అనుమతులు లేకుండా అక్రమంగా లేఅవుట్ చేస్తున్నారని ఆరోపించారు.మున్సిపల్ నిబంధనల ప్రకారం ప్రజా అవసరాల కోసం కేటాయించాల్సిన 10 శాతం భూమిని మున్సిపాలిటీ పేరిట రిజిస్ట్రేషన్ చేయకుండా,రేరా నిబంధనలను సైతం ఉల్లంఘిస్తూ రోడ్లు,కాంపౌండ్ వాల్ నిర్మించి ప్లాట్లు అమ్ముతున్నారని మండిపడ్డారు.డీటీసీపీ లేని ప్లాట్లను నాలా ఆధారంగా కొనుగోలు చేస్తే భవిష్యత్తులో భవన నిర్మాణ అనుమతులు రావని,ప్రజలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ అక్రమ వెంచర్‌పై పూర్తిస్థాయి విచారణ జరిపించి,రెవెన్యూ అధికారుల ద్వారా నాలా ప్రక్రియను,సబ్ రిజిస్ట్రార్ ద్వారా ప్లాట్ల రిజిస్ట్రేషన్లను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.అలాగే మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని,10 శాతం భూమిని పురపాలక సంఘం పేరిట బదలాయించేలా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్‌ను వేడుకున్నారు.



గంటలోనే 10 తులాల బంగారం రికవరీ, బాధితుడికి అప్పగింత

- బుగ్గారం ఎస్ఐ శ్రీకాంత్ బ్లూకోల్ట్ కానిస్టేబుల్ సంపత్ చాకచక్యంతో బంగారం గుర్తింపు
- తక్షణ స్పందన విధి నిర్వహణ పట్ల అంకితభావాన్ని అభినందించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)

బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో పొరపాటున పోగొట్టుకున్న 10 తులాల బంగారాన్ని డయల్ 112కు వచ్చిన ఫిర్యాదుపై బుగ్గారం పోలీసులు కేవలం గంట వ్యవధిలోనే గుర్తించి బాధితుడికి తిరిగి అప్పగించారు పోలీసుల తక్షణ స్పందన చాకచక్యమైన విచారణతో బాధితుడికి విలువైన బంగారం తిరిగి లభించింది వివరాల్లోకి వెళితే.. గొల్లపల్లి మండలానికి చెందిన మూట శంకర్ తన మరదలి వివాహం నిమిత్తం బొంబాయిలో 10 తులాల బంగారం కొనుగోలు చేసి బ్యాగులో భద్రపరుచుకొని ధర్మపురికి బయలుదేరాడు జగిత్యాల నుంచి ధర్మపురికి వెళ్లే బస్సులో ప్రయాణిస్తుండగా వెల్గొండ స్టేజీ దాటిన అనంతరం తన బ్యాగు కనిపించకపోవడంతో వెంటనే డయల్ 112కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాడు వెంటనే స్పందించిన బ్లూకోల్ట్స్ విధుల్లో ఉన్న బుగ్గారం పోలీస్ కానిస్టేబుల్ సంపత్ (2177) ఫిర్యాదు వివరాలను ఎస్ఐ శ్రీకాంత్‌కు తెలియజేశారు దీంతో ఎస్ఐ శ్రీకాంత్ కానిస్టేబుల్ సంపత్‌తో కలిసి తక్షణమే రంగంలోకి దిగి వెల్గొండ స్టేజీ పరిసరాల్లో విచారణ చేపట్టారు గ్రామంలో యువకులను ఆరా తీస్తూ రాత్రి సమయంలో ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చారా అనే కోణంలో వివరాలు సేకరించారు ఈ క్రమంలో యువకులు ఇచ్చిన సమాచారంతో ఓ వ్యక్తి ఇంటికి వెళ్లి విచారించగా బస్సులో తన బ్యాగు అనుకొని పొరపాటున మరొకరి బ్యాగును తీసుకువచ్చినట్లు గుర్తించారు

రెండు బ్యాగులు ఒకే విధంగా ఉండటంతో జరిగిన పొరపాటును నిర్ధారించి ఆ బ్యాగును తనిఖీ చేయగా అందులోని చిన్న బ్యాగులో భద్రపరిచిన 10 తులాల బంగారం లభించింది అనంతరం ఎస్ఐ శ్రీకాంత్ బంగారాన్ని స్వాధీనం చేసుకొని బాధితుడు మూట శంకర్‌ను అతని బావ మరిదిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి 10 తులాల



బంగారాన్ని వారికి అప్పగించారు డయల్ 112కు ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి కేవలం గంట వ్యవధిలోనే చాకచక్యంగా విచారణ చేపట్టి పోగొట్టుకున్న 10 తులాల బంగారాన్ని గుర్తించి బాధితుడికి తిరిగి అప్పగించిన బుగ్గారం ఎస్ఐ శ్రీకాంత్ బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్ సంపత్ (2177)లను జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు ప్రజలకు ఆపద సమయంలో పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుందని అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112ను సంప్రదించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సూచించారు

తెలంగాణ ఉద్యమంలో కాకా కుటుంబం త్యాగాలు మరువలేనివి

- ఎస్సీల అభ్యున్నతికి కాకా వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం
- కాకా ఆశయాలను కొనసాగిస్తున్న వివేక్, వంశీకృష్ణ

మంథని, నవంబర్ 9: వుదయం ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కాకా వెంకటస్వామి కుటుంబం చేసిన త్యాగాలు, సేవలు మరువలేనివని పెద్దపల్లి జిల్లా మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పల పోచ మల్లయ్య, డివిజన్ అధ్యక్షుడు ఎడ్ల కృష్ణయ్య అన్నారు. సోమవారం మంథనిలోని మాల మహానాడు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ యువతలో సృజనాత్మకత, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు కాకా గ్రోత్ ఫండ్ ద్వారా రూ.5 లక్షల వరకు సీడ్ గ్రాంట్ అందించే కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. యువత ఉద్యోగాలు పొందేవారిగా కాకుండా, ఇతరులకు ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలన్నదే ఈ కార్యక్రమాల లక్ష్యమని పేర్కొన్నారు. గడ్డం వినోద్ కుమార్ సైతం తండ్రి ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవలో కొనసాగుతున్నారని తెలిపారు. కాకా వెంకటస్వామి ఆశయాలను విద్య, ఉపాధి, యువత అభివృద్ధి, దళితుల సంక్షేమం ద్వారా ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అప్పల పోచ మల్లయ్య, ఎడ్ల కృష్ణయ్య పేర్కొన్నారు.

సమాచార హక్కు చట్టంపై విద్యార్థులకు అవగాహన

- ఘనంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ద్వితీయ వార్షికోత్సవం
- మొక్కలు నాటిన కమిటీ సభ్యులు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 09 (వుదయం ప్రతినిధి) :



సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మొక్కలు నాటించడంతో పాటు సమాచార హక్కు చట్టం ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమం చేపట్టారు.కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు పులి మధుకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కమిటీ రెండేళ్లుగా చేపట్టిన ప్రజా చైతన్య కార్యక్రమాలను వివరించారు. సమాచార హక్కు చట్టం–2005 ద్వారా ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికారుల జవాబుదారీతనం పెంపొందించడంతో పాటు అవినీతి నిర్మూలనకు కృషి చేయవచ్చని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం సామాన్య పౌరుడి చేతిలో ఉన్న శక్తివంతమైన ఆయుధమని, ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కమిటీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'పల్లెకో ప్రతినిధి – ప్రతి గ్రామానికి ఒక ప్రతినిధి కార్యక్రమాన్ని వివరించారు. ప్రతి గ్రామంలో కమిటీ ప్రతినిధులను నియమించి ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించడం, గ్రామస్థాయి సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.రాబోయే రోజుల్లో జాతీయ స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు సంస్థను మరింత బలోపేతం చేస్తూ ప్రజా ప్రయోజన కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. రెండేళ్ల ప్రస్థానంలో సంస్థ అభివృద్ధికి కృషి చేసిన నాయకులు, సభ్యులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులతో పాటు జిల్లా జనరల్ సెక్రటరీ గోస్కుల నాంపల్లి, కన్వీనర్ కంటే మల్లయ్య, ఇన్‌చార్జి నర్సింగోజ్ శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొల్లూరి సంతోష్, బైరి రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్లు చంద్ర భాస్కర్, గోనెల రాజు, కార్యదర్శులు అనంతుల రాజు, గోడిసేల చంద్రమౌళి, మెరుగు గణేష్ రాజు, గొల్లపల్లి మైపాల్, జాయింట్ సెక్రటరీలు బూర సురేష్, పార్వతీ ప్రశాంత్, రాగల రాజమౌళి, ఉప్పుల మల్లేష్ రెడ్డి, వేములవాడ నియోజకవర్గ అధ్యక్షుడు మల్లేవేని సురేష్, మున్సిపాలిటీ అధ్యక్షుడు చేకూర్తి నవీన్, వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





కోరుట్ల నవంబర్ 09 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినన్ని పురస్కరించుకొని కథలాపూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలిచాల సత్యనారాయణ అధ్యక్షతన కేక్ కటింగ్ చేసి టపాకాయలు పేల్చి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఒక జడ్పిటిసి స్థానం నుండి అతి తక్కువ సమయంలో దొరల గడీలను బద్దలు కొట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి స్థానాన్ని అధిరోహించిన గొప్ప ధైర్యశాలి రేవంత్ రెడ్డి అని అటు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుల మెప్పును పొంది స్థానిక రాష్ట్ర కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను ఏకం చేసి కార్యకర్తలకు తానున్నానాన్న ధైర్యం కల్పిస్తూ ప్రజలకు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తాడని తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన మండల గ్రామ స్థాయిలలో ఆయా శాఖలలో పలు హోదాలు కలిగిన సీనియర్ నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అలాగే రేవంత్ రెడ్డి అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

సీనియర్ సిటిజన్ల దీపావళి సమ్మేళనం

జగిత్యాల నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో దీపావళి పండుగ సందర్భంగా సోమవారం దీపావళి సీనియర్ సిటిజన్ల సమ్మేళనం జరుపుకున్నారు ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ దీపావళి అంటే చీకటిపై వెలుగుకు చెడుపై మంచికి ఇది విజయ సంకేతమన్నారు అనంతరం వివిధ రంగాల్లో సేవలు అందించిన సీనియర్ సిటిజన్లను హరి అశోక్ కుమార్ సన్మానించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి హన్మంత్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్ పూసాల అశోక్ రావు ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్ కొయ్యడ సత్యనారాయణ ఆర్గనైజింగ్ కార్యదర్శి బొబ్బాటి కరుణ ధర్మపురి అధ్యక్షులు కండ్ల గంగాధర్ కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం బుగ్గారం కార్యదర్శి దుబ్బేశం జగిత్యాల పట్టణ అధ్యక్షులు మానాల కిషన్ సింగం గంగాధర్ భాస్కర్ పుప్పాల నర్సింగరావు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయమే లక్ష్యం

- గ్రీవెన్స్ డేలో 16 ఫిర్యాదుల స్వీకరణ
- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

రాజన్న సిరిసిల్ల నవంబర్ 09 (వుదయం ప్రతినిధి) :



బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, వారికి సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డేలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి 16 ఫిర్యాదులను స్వీకరించారు. సంబంధిత పోలీస్‌స్టేషన్ల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, ఫిర్యాదులపై చట్టప్రకారం విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. పోలీస్‌స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలన్నారు.గ్రీవెన్స్ డేలో స్వీకరించిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కార పురోగతిని నిరంతరం సమీక్షిస్తున్నామని తెలిపారు. పోలీస్ శాఖపై ప్రజలకు నమ్మకం, భరోసా కలిగేలా సమర్థవంతమైన సేవలు అందిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు.



మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జ్ఞాపిక అందజేత

కరీంనగర్ నవంబర్ 09 (వుదయం ప్రతినిధి):

కరీంనగర్ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కరీంనగర్ డిసిసి అధికార ప్రతినిధి అనంతుల రమేష్ ఆధ్వర్యంలో నాయకులు, ప్రజాప్రతినిధులు చిరు జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అర్బన్ డీసీసీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేశం, 23వ డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి రాజకుమార్, డీసీసీ అధికార ప్రతినిధి అనంతుల రమేష్, భాస్కర్ నాయక్,సత్తినేని శ్రీకాంత్ డివిజన్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి

కోరుట్ల నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)

మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో ఇటీవల మరణించిన ఏనుగు రాజిరెడ్డి కుటుంబాన్ని సోమవారం పరామర్శించి వారి కుమారుడైన రమేష్ రెడ్డి కి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి ఈ పరామర్శలో మాజీ సర్పంచ్ నవీన్ రెడ్డి శంకర్ నవీన్ రాఘవరెడ్డి దేవరాజు తదితరులు పాల్గొన్నారు.



దళిత సర్పంచ్ కుటుంబంపై కులదూషణలు సహించేది లేదు

- బాధ్యులను 24 గంటల్లో అరెస్టు చేయాలి
- మాదిగ యువశక్తి ఫౌండర్, చైర్మన్ ఆసంపల్లి శ్రీనివాస్ వాసు

మంథని, నవంబర్ 9: వుదయం ప్రతినిధి

మంథని మండలం పుట్టపాక గ్రామ సర్పంచ్ కన్నూరి రాజబాబు, ఆయన కుటుంబ సభ్యులపై నగరంపల్లి ఉపసర్పంచ్ పోరెడ్డి తిరుపతి రెడ్డి కులం పేరుతో దుర్భాషలాడినట్లు వచ్చిన ఆరోపణలను నిరసిస్తూ పుట్టపాక ప్రధాన రహదారిపై భారీ రాస్తారోకో నిర్వహించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని మాదిగ యువశక్తి కోర్ కమిటీ సభ్యులు, న్యాయవాదులు, దళిత సంఘాల నాయకులు పరామర్శించి సంఘీభావం తెలిపారు.



ముత్యంపేట నిజాం చెక్కర ఫ్యాక్టరీని వెంటనే పునఃప్రారంభించాలి

మంత్రులకు జువ్వాడి కృష్ణారావు విజ్ఞప్తి

కోరుట్ల నవంబర్ 09 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం ముత్యంపేట నిజాం చెక్కర కర్మాగారాన్ని వెంటనే పునఃప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు రాష్ట్ర పరిశ్రమల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు లకు విజ్ఞప్తి చేశారు హైదరాబాదులో మంత్రులను కలిసి నిజాం చెక్కర కర్మాగారం గతంలో లాభాల దిశలో నడుస్తున్న ఫ్యాక్టరీని అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం మూసి వేసిందని కావున మన ప్రభుత్వం వెంటనే పునఃప్రారంభించాలని పేర్కొన్నారు ఫ్యాక్టరీ పునరుద్ధరణకు అవసరమైన నిధులు వెంటనే కేటాయించి ఆధునిక యంత్రాలతో ఫ్యాక్టరీ పున ప్రారంభించాలని కోరారు ఈ ప్రాంతంలో చెరుకు సాగు చేసే రైతులకు ప్రోత్సాహకాలు అందించాలని గతంలో ఫ్యాక్టరీలో పని చేసిన కార్మికులకు స్థానిక నిరుద్యోగ యువత కు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు ఈ మేరకు మంత్రులు సానుకూలంగా స్పందించినట్లు జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోరుమంతుల ప్రవీణ్ కుమార్ ఎలేటి జలపతి రెడ్డి గోల్కొండ రమేష్ షేక్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేసే అభ్యర్థులనే ఎన్నికల్లో నిలబెట్టాలి

- స్వార్థపరులకు ఎన్నికల బరిలో తావివ్వకూడదు
- వాయిస్ ఆఫ్ తెలంగాణ జనసేన ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల విస్తృత ప్రచారం
- వాయిస్ ఆఫ్ తెలంగాణ జనసేన మండల కన్వీనర్ శ్రీకాంత్

ఖానాపురం, నవంబర్ 9 (వుదయం ప్రతినిధి);

ప్రజలకు సేవ చేసే అభ్యర్థులను ఎన్నికలలో బలపరచాలని వాయిస్ ఆఫ్ తెలంగాణ జనసేన ఆధ్వర్యంలో వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి డాక్టర్ గడ్డల శ్రీనివాసరావు ప్రచార రథం ద్వారా మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించినట్లు వాయిస్ ఆఫ్ తెలంగాణ జనసేన మండల కన్వీనర్ రొడ్డ శ్రీకాంత్ తెలిపారు. నియోజకవర్గ జనసేన నాయకుడు మేరుగు శివకోటి యాదవ్ సూచనల మేరకు మండల కేంద్రంలోని పై బస్టాండ్ సమీపంలోని హనుమాన్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి వాయిస్ ఆఫ్ తెలంగాణ జన సేన ఎమ్మెల్సీ ప్రచార రథాన్ని కన్వీనర్ ప్రారంభించి ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో అవగాహన లేని వ్యక్తులు నిలవడం విద్యావంతులు మేధావులు ఓట్లు వేయడం జరుగుతుందని తెలుపుతూ, ఇప్పటికైనా ఈ పద్ధతి మార్చి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండి ప్రజలకు విద్యావంతులకు ప్రతి ఒక్కరికి సమస్యలను తన సమస్యగా భావించి పరిష్కారం చేసే తెలివైన నాయకున్ని అభ్యర్థిగా నిలబెట్టి ఓట్లు వేయాలని పట్టభద్రులకు మేధావులకు చదువుకున్న ప్రతి ఒక్కరికి ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మండల కేంద్రంతో పాటు బుధరావుపేట, మంగళవారిపేట, ధర్మారావుపేట గ్రామాలు పరిధిలోని వాయిస్ ఆఫ్ తెలంగాణ జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రచార రథాన్ని రథం ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి వరంగల్ ఖమ్మం



నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో జనసేన ఆధ్వర్యంలో పోటీ చేస్తున్న అభ్యర్థికి పట్టబద్రుడు మేధావులు తదితరులు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వంగ మహేష్, ,వీరమల్ల రాములు, తునం స్వామి, కోటి, సతీష్, విక్రమ్, రహీం,తదితరులు పాల్గొన్నారు.

బోసిబోయిన ప్రజావాణి

హసన్ పర్తి నవంబర్ 9 (వుదయం ప్రతినిధి):

హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి బోసిపోయింది. మండల పరిషత్ అధికారి సుమనవాణి అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణిలో ఒక్క దరఖాస్తు సైతం రాలేదని, ప్రజావాణికి పలు శాఖలకు చెందిన 19 మంది అధికారులు మాత్రమే హాజరైనట్లు ఎంపీడీఓ ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కార కోసం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజావాణి క్రమేణా ఆశించిన స్పందన కొరవడింది. మండల కేంద్రంల్లో నిర్వహించే ప్రజావాణికి కీలక శాఖ అధికారులు సకాలంలో హాజరు కాకపోవడం, గ్రామ, మండల స్థాయి ప్రజలకు ప్రజావాణి పై సరైన అవగాహన కల్పించకపోవడం, అర్జీల



పరిష్కారం లభించడంలేదు దీంతో మళ్లీ అర్జీలు ఇవ్వడానికి ప్రజలు ఉత్సాహం చూపించడం లేదు. వివిధ శాఖల అధికారుల మధ్య సరియైన సమన్వయం లేకపోవడం వల్ల కుర్చీలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. వచ్చిన అధికారులు సైతం సంతకాలు చేసి సమయం కాకముందే వెళ్ళిపోతున్నారని పలువురు విమర్శిస్తున్నారు.

ప్రజావాణి లో ప్రజల నుండి దరఖాస్తు లు నిల్

పర్వతగిరి , నవంబర్ 9 (వుదయం ప్రతినిధి):

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పర్వతగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరణ కోసం ఎదురు చూసారు. అయితే ఈ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి కేవలం ఒక్క దరఖాస్తు కూడ అందక పోవటం గమనార్హం. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ డిప్యూటీ తహసీల్దార్ హారతి , ఎంపీఓ శేషు తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని అధికారులు సూచించారు.



మాజీ జడ్పీటీసీ అజయ్ కుటుంబ సభ్యులకు పరామర్శ!

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

రఘునాథపల్లి, నవంబర్ 09 (వుదయం ప్రతినిధి) :

రఘునాథపల్లి మండల మాజీ జడ్పీటీసీ సభ్యుడు బొల్లం అజయ్ ఇటీవల మృతి చెందడంతో, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సోమవారం వారి నివాసానికి చేరుకుని బొల్లం అజయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారికి ధైర్యం చెప్పారు. అజయ్ మృతి పట్ల ఎంపీ విచారం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



శాస్త్రీయ విజ్ఞానం , సాంకేతిక నైపుణ్యం మాదిగ విద్యార్థులు పెంచుకోవాలి

- ఎస్సీ వర్గీకరణ ఫలాలు అందుకొని విద్యా ఉద్యోగాల్లో రాణించాలి
- మహనీయుల ఆశయాల సాధన కోసం MSF లో భాగస్వాములు కావాలి
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఇంచార్జి డా. గోవిందు నరేష్ మాదిగ

పర్వతగిరి , నవంబర్ 9 (వుదయం ప్రతినిధి):

పర్వతగిరి మండల మాదిగ విద్యార్థుల సదస్సు గ్రామ పంచాయతీ ఆవరణలో MSF జిల్లా ఇంచార్జి చింతం సిద్ధు మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం మాసాని రమేష్ మాదిగ స్వాగత ఉపన్యాసం చేశారు. MRPS రాష్ట్ర ఇంచార్జి డా.గోవిందు నరేష్ మాదిగ ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు. ఆధునిక మాదిగ విద్యార్థి లోకం శాస్త్రీయంగా ఆలోచించడం నేర్చుకొని, శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, ప్రపంచంతో పోటీ పడే విధముగా సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని MRPS రాష్ట్ర ఇంచార్జి డా.గోవిందు నరేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ " మారుతున్న కాలానికి అనుగుణంగా కుల వివక్షత రూపాలు కూడా మారాయి కానీ కుల వివక్షత మాత్రం అంతం కాలేదని అన్నారు.కుల వ్యవస్థ నుండి ఎదురయ్యే సవాళ్లను అధిగమించి ముందుకు వెళ్లగలిగే సంకల్ప బలాన్ని మాదిగ విద్యార్థులు పెంచుకోవాలి అని అన్నారు.మాదిగ జాతి విద్యా ఉద్యోగాల్లో ముందుకు నడవాలంటే రిజర్వేషన్లు అందుబాటులోకి రావాలని మంద కృష్ణ మాదిగ మూడు దశాబ్దాలు పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని సాధించి పెట్టాడని అన్నారు. మహనీయుల బాట – మంద కృష్ణ మాదిగ మాట మాదిగ విద్యార్థుల భవిష్యత్తుకు దిక్సూచిగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో నూతన మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (MSF) మండల కమిటీ ఎన్నిక చేయడం జరిగిందని MRPS వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి కట్ల రాజశేఖర్ మాదిగ తెలిపారు. కార్యక్రమంలో MSP జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇంచార్జి వంగూరి ఆనంద్ రావ్ మాదిగ, MRPS మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ములుగు జిల్లా ఇంచార్జి చాతాల్ల రమేష్ మాదిగ, MRPS వరంగల్ జిల్లా ఇంచార్జి కట్ల రాజశేఖర్ మాదిగ, MSP మాజీ జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ, MSP మాజీ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ధర్మయ్య మాదిగ, KU మాజీ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్ మాదిగ, MRPS మాజీ మండల అధ్యక్షులు బర్ల యాకయ్య మాదిగ, MRPS మండల ప్రధాన కార్యదర్శి చిన్నపెల్లి వెంకన్న మాదిగ, మహిళా సమైక్య అధ్యక్షులు చిర్ర ఐశ్వర్య మాదిగ, ఎడ్ల దివ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా 'జాతీయ న్యాయ సేవల దినోత్సవం'

- కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జ్ కార్యదర్శి ప్రతీక్ సిహాగ్
- ఉచిత న్యాయ సహాయాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

వరంగల్ లీగల్, నవంబర్ 09 (వుదయం ప్రతినిధి) :

జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్‌లోని ప్రభుత్వ బాలుర పరిశీలక గృహం (ఒబ్జర్వేషన్ హోమ్)లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జ్ కార్యదర్శి, న్యాయమూర్తి ప్రతీక్ సిహాగ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. హోమ్‌లోని బాలలచే కేక్ కట్ చేయించి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, వారి హక్కులు మరియు చట్టాలపై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ప్రతీక్ సిహాగ్ మాట్లాడుతూ, చట్టం ప్రతి ఒక్కరికీ సమానమైన అవకాశాలను, రక్షణను కల్పిస్తుందని పేర్కొన్నారు. అనంతరం హోమ్‌లోని వసతులు, పరిశుభ్రత, బాలలకు అందుతున్న భోజనం మరియు వైద్య సేవలను ఆయన స్వయంగా పరిశీలించి, బాలల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్.సురేష్ మాట్లాడుతూ, జేజే యాక్ట్ (చిన్న పిల్లల న్యాయ చట్టం) పరిధిలోకి వచ్చే బాలలకు మరియు అర్హులైన నిరుపేదలకు కోర్టులలో ఉచితంగా లీగల్ కౌన్సిల్ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్. రజిని మాట్లాడుతూ, బాలలు నిరాశకు లోనుకాకుండా చదువు, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచిస్తూ ఉచిత హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హోమ్ సూపరింటెండెంట్ శ్రీదేవి, సిబ్బంది, బాలలు పాల్గొన్నారు.



హనుమకొండలో పోలీసులు 5 ఫోన్లు యజమానులకు అప్పగింత



హనుమకొండ క్రైం, నవంబర్ 09 (వుదయం ప్రతినిధి): హనుమకొండలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను పోలీసులు సీఐఆర్ (సీఈఐఆర్) పోర్టల్ ద్వారా గుర్తించి, నవంబర్ 09న వాటిలో 5 సెల్‌ఫోన్లను యజమానులకు తిరిగి అప్పగించారు. పోలీస్ హెడ్‌క్వార్టర్స్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత బాధితులకు ఫోన్లు అందజేశారు. సీఐఆర్ (సీఈఐఆర్) పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసుకోవాలని సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వారికి డీసీపీ దారా కవిత సూచించారు. ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు.

పీపీఎల్ విజేతలకు ఫౌండేషన్ బహుమతులు

పరకాల నవంబర్ 9 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలో నవంబర్ 9న నిర్వహించిన పరకాల ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ, శాసనమండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన, విజేత జట్లకు పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులు అందించేందుకు స్పాన్సర్ చేస్తామని ప్రకటించారు. యువత చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రతిభను చాటుకోవాలని పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంచుతాయని, క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను అలవర్చుతాయని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరించి ముందుకు సాగడమే క్రీడాస్ఫూర్తి అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు సరైన వేదిక, అవకాశాలు, ప్రోత్సాహం అవసరమని ఎమ్మెల్సీ అన్నారు. అలాంటి మద్దతు లభిస్తే యువ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో సత్తా చాటగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. పరకాలలో పీపీఎల్ వంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. పరకాల ప్రీమియర్ లీగ్ ద్వారా యువతలో క్రీడలపై ఆసక్తి పెరగడంతోపాటు స్థానిక ప్రతిభకు అవకాశం లభిస్తుందని పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం, స్థానిక క్రీడాకారులకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు. ప్రతి క్రీడాకారుడు కష్టపడి సాధన చేసి తన ప్రతిభతో పరకాల ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. పోటీల్లో పాల్గొంటున్న అన్ని జట్లు క్రీడాస్ఫూర్తితో ఆడి విజయాలు సాధించాలని కోరారు. టోర్నమెంట్ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. పోచంపల్లి ఫౌండేషన్ స్థానిక క్రీడాకారులకు మద్దతు ప్రకటించడంతో క్రీడాభిమానుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. పీపీఎల్‌లో విజేతలుగా నిలిచే జట్లకు బహుమతుల స్పాన్సర్‌షిప్ ప్రకటన టోర్నమెంట్‌కు ప్రోత్సాహంగా నిలిచింది. క్రీడా రంగంలో



యువత భవిష్యత్తుకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఫౌండేషన్ మద్దతు కొనసాగుతుందని పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పరకాల పట్టణంలో జరుగుతున్న పీపీఎల్ పోటీలు స్థానిక క్రీడాకారులకు వేదికగా నిలుస్తున్నాయి.

నర్సంపేట మహిళా జైలులో ఖైదీలకు ఉచిత న్యాయ సహాయంపై అవగాహన సదస్సు



వరంగల్ జిల్లా నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 9.

వరంగల్ జిల్లా నర్సంపేట మహిళా ప్రత్యేక కారాగారంలో నవంబర్ 9న మహిళా ఖైదీలకు ఉచిత న్యాయ సహాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. న్యాయ సేవా విజ్ఞాన దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమానికి జైలు సూపరింటెండెంట్ స్రవంతి అధ్యక్షత వహించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ యూసఫ్ మాట్లాడుతూ, చట్టాలపై అవగాహన ప్రతి పౌరుడి హక్కన్నారు. ఆర్థిక స్థోమత లేని వారికి ఉచిత న్యాయ సహాయం అందించడమే న్యాయ సేవాధికార సంస్థ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో మహిళా ఖైదీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, ఉచిత న్యాయవాది, బెయిల్ సదుపాయాలపై వివరించారు.

జిల్లా రిజిస్ట్రార్ ఆదేశాలు బేఖాతరా?



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 09 (వుదయం ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ వ్యవహారాలపై ఆరోపణలు కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లా రిజిస్ట్రార్ రవీందర్ రావు నవంబర్ 9న సంబంధిత అధికారి అప్పారావును వివరణ కోరినట్లు తెలిపారు. అయితే ఆ వివరణ ఇప్పటివరకు తనకు అందలేదని చెప్పారు. మధ్యవర్తుల ద్వారా పనులు జరుగుతున్నాయన్న ఆరోపణలపై అప్పారావుతో మరోసారి మాట్లాడి వివరాలు తెలుసుకుంటానని పేర్కొన్నారు. కార్యాలయంలో మధ్యవర్తుల ప్రమేయం, పార్టిషన్ రిజిస్ట్రేషన్ల పేరిట వసూళ్లు, ప్రైవేటు వ్యక్తుల స్వేచ్ఛాయుత రాకపోకలపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 1/70 యాక్ట్ పరిధిలో పార్టిషన్ రిజిస్ట్రేషన్లకు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన రుసుములకు అదనంగా డబ్బులు ఎందుకు చెల్లించాల్సి వస్తోందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పార్టిషన్ రిజిస్ట్రేషన్లతో పాటు ఇతర రిజిస్ట్రేషన్ పనుల్లోనూ మధ్యవర్తుల ద్వారా నగదు వసూళ్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఆ మొత్తాలు మధ్యవర్తుల వద్దే ఉంటున్నాయా, సంబంధిత అధికారులకు చేరుతున్నాయా అన్నది స్పష్టంగా తెలియాల్సి ఉంది. మధ్యవర్తుల నుంచి అధికారులకు నేరుగా, డ్రైవర్ల ద్వారా లేదా ఇతర మార్గాల్లో నగదు చేరుతోందా అనే అనుమానాలపై సమగ్ర విచారణ అవసరమని ప్రజలు కోరుతున్నారు. సిబ్బంది విధులు నిర్వహించే క్యాబిన్లలోకి ప్రైవేటు వ్యక్తులు నేరుగా వెళ్లి అధికారులతో మాట్లాడుతున్నారన్న అంశం కూడా చర్చకు వచ్చింది. కార్యాలయంలోకి వచ్చే వారి వివరాలు, వారి పాత్ర, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఉన్న ప్రమేయాన్ని ఉన్నతాధికారులు పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రైవేటు వ్యక్తుల జోక్యం ఎంతవరకు ఉందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వసూళ్ల ఆరోపణలు, నగదు లావాదేవీలు, మధ్యవర్తుల వ్యవహారాలపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ రుసుములు, అదనపు చెల్లింపుల ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని కోరుతున్నారు. అవసరమైతే అవినీతి నిరోధక శాఖ అధికారులు నిఘా పెట్టి వాస్తవాలను వెలికితీయాలని అభిప్రాయపడుతున్నారు. జిల్లా రిజిస్ట్రార్ వివరణ కోరినా సమాధానం అందకపోవడం, కార్యాలయంలో మధ్యవర్తుల ప్రమేయంపై ఆరోపణలు కొనసాగడం ప్రజల్లో మరిన్ని సందేహాలకు దారితీస్తోంది. పార్టిషన్ రిజిస్ట్రేషన్ల పేరిట వసూలవుతున్నట్లు చెబుతున్న నగదు ఎవరికి చేరుతోంది, ప్రైవేటు వ్యక్తుల ప్రవేశానికి బాధ్యులెవరన్న ప్రశ్నలు ముందుకొస్తున్నాయి. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు ఎప్పుడు స్పందిస్తారు, ఏసీబీ విచారణకు ఆదేశిస్తారా అన్నది చర్చనీయాంశంగా మారింది. అప్పారావు వివరణ అందకపోవడం, ఆరోపణలు కొనసాగుతుండటంతో విచారణ ఎప్పుడు జరుగుతుందో, చర్యలు ఎప్పుడు తీసుకుంటారో ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

రైతు బీమా ఐదు లక్షలు వెంటనే అందించాలని డిమాండ్

బీఆర్ఎస్ కార్యకర్త అనారోగ్యంతో మృతి

ఖానాపురం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త జాటోత్ ఈర్యా అనారోగ్యంతో మృతి చెందారు. ఈర్యాకు 55 ఏళ్లు. నవంబర్ 9న జరిగిన ఈ ఘటనతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగారు. మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, సర్పంచుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ మృతదేహాన్ని సందర్శించారు. పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. మృతుడు రైతు కావడంతో రైతు బీమా కింద లభించే ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం వెంటనే కుటుంబానికి అందించాలని వేములపల్లి ప్రకాష్ రావు, దాసరి రమేష్ డిమాండ్



చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిల్, యాకూబ్, బోడ దేవా, ఉప్పు రాజు, వార్డు సభ్యుడు అజహార్, కుమారస్వామి, ఎల్లయ్య, స్వామి నాయకులు గంగాపురం రాజు, గంగాపురం పాల్గొన్నారు.

సత్తన్న జన్మదిన వేడుకలు ఘనంగా



శాయంపేట వుదయం జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లక్ష్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి తెలిపారు. శాయంపేట మండలంలో సోమవారం ఎమ్మెల్యే సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు వైభవంగా నిర్వహించాయి. వేడుకలకు ఎమ్మెల్యే అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై గండ్ర సత్యనారాయణ రావుకు శుభాకాంక్షలు తెలిపారు. డీజే సంగీతం మధ్య బాణసంచా కాల్చి, నృత్యాలతో కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. కేక్ కటింగ్, పండ్ల పంపిణీతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. కార్యక్రమాల ద్వారా నాయకులు, కార్యకర్తలు తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. శాయంపేటలో గతంలో ఎన్నడూ లేనివిధంగా వేడుకలు జరగడంతో పండగ వాతావరణం నెలకొంది. బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రజలతో మమేకమవుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో గండ్ర సత్యనారాయణ రావు మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యేకు భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని బుచ్చిరెడ్డి కోరారు. కార్యక్రమంలో చల్లా చక్రపాణి, బాసాని చంద్రప్రకాష్, మారపెల్లి రవీందర్, వైనాల కుమార్, చిందం రవి, శానం కుమారస్వామి, సాధు నాగరాజు, కొమ్ముల భాస్కర్, కట్టయ్య, సదానందం, శరత్ పాల్గొన్నారు. పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు కూడా వేడుకలకు హాజరయ్యారు. ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను 09వ తేదీన నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

నాయిని రాజేందర్ రెడ్డి సూచనలతో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల కుటుంబంలో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు



వరంగల్ సిటి, నవంబర్ 09 (వుదయం ప్రతినిధి): వరంగల్‌లో నవంబర్ 09న ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల కుటుంబంలో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి అండగా ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సూచనల మేరకు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు కనుకుంట్ల రమేష్, సంధ్యారాణి దంపతులకు నూతన వస్త్రాలు అందజేశారు. తాజా మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు అధ్యక్షతన జరిగిన వేడుకల్లో నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి మార్కా విజయ్ కుమార్, డీసీసీ సభ్యుడు మామిండ్ల సురేష్ పాల్గొన్నారు.

దీపావళి వేడుకలు ఘనం



హనుమకొండ సిటీ, నవంబర్ 09 (వుదయం ప్రతినిధి): హనుమకొండలోని 31వ డివిజన్‌లో నవంబర్ 9న దీపావళి వేడుకలతోపాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక ప్రజలతో కలిసి ఘనంగా నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సూచనల మేరకు కార్యక్రమాన్ని చేపట్టారు. వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. అనంతరం స్థానికులకు స్వీట్లు పంపిణీ చేశారు. దీపావళి సంబరాల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్థానికుల భాగస్వామ్యం కనిపించింది. తాజా మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు, డివిజన్ ఇంచార్జి మార్క విజయ్ కుమార్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. వారి అధ్యక్షతన నిర్వహణ కొనసాగగా, వేడుకల ఏర్పాట్లలో డివిజన్ స్థాయి నాయకత్వం కీలకంగా వ్యవహరించింది. కార్యక్రమంలో డీసీసీ మెంబర్ మామిళ్ల సురేష్, పిండి రమేష్, మంద సునీల్, కనుకుంట్ల కృష్ణ, శీలం శ్రీనివాస్ పాల్గొన్నారు. వెనుకంటి తిరుపతి, కోడిగొప్పుల సంజీవ, మామిండ్ల రమేష్, వెనుకంటి రామ్ కూడా హాజరయ్యారు. పిండి హరీష్, కూర క్రాంతి, వేల్పుల సాయి, మావిదాల సంతోష్, మాచర్ల అనిల్ వేడుకల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమానికి వచ్చారు. స్థానిక ప్రజలు విశేష సంఖ్యలో హాజరై వేడుకల్లో భాగస్వాములయ్యారు.

అక్రిడిటేషన్ లేకున్నా రిపోర్టర్లకు అండ

తొర్రూరు నవంబర్ 09 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వ గుర్తింపు కలిగిన ఆర్ఎన్ఐ పత్రికల్లో పనిచేసే రిపోర్టర్లను అక్రిడిటేషన్‌తో సంబంధం లేకుండా అన్ని విధాలా ఆదుకోవాలని సీనియర్ వర్కింగ్ జర్నలిస్ట్ కొమ్మనబోయిన యాకయ్య కోరారు. తొర్రూరులో నవంబర్ 9న ఆయన ఈ డిమాండ్ చేశారు. జర్నలిస్టు సంఘాలు సభ్యత్వాలకే పరిమితం కాకుండా రిపోర్టర్లకు ఉచిత వైద్యం, విద్య అందేలా సంఘటితంగా కృషి చేయాలని మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా నాయకుడు వెల్తూరి పూర్ణ రామ్ చందర్ అన్నారు. ప్రభుత్వ గుర్తింపు ఉన్న పత్రికల్లో పనిచేసే రిపోర్టర్లతోపాటు వారి కుటుంబ సభ్యులందరికీ అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం కల్పించాలని వారు కోరారు. ప్రతి విలేకరి పిల్లలకు పాఠశాలల్లో ఉచిత విద్యా సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అక్రిడిటేషన్ కార్డును జర్నలిస్టు సంఘ సభ్యత్వానికి అవసరం లేకపోయినా, వైద్యం మరియు విద్యా సౌకర్యాలకు అదే కార్డును ప్రామాణికంగా పరిగణించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై



ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన మన ప్రగతి రిపోర్టర్ రాయిశెట్టి ఉపేందర్‌ను సోమవారం తొర్రూరు పట్టణంలోని ఆయన స్వగృహంలో వర్కింగ్ జర్నలిస్టులు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జర్నలిస్టు సంఘాలన్నీ ఏకమై ఈ హక్కుల సాధనకు ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని కొమ్మనబోయిన యాకయ్య, వెల్తూరి పూర్ణ రామ్ చందర్ కోరారు. పరామర్శ కార్యక్రమంలో జర్నలిస్ట్ మహంకాళి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

దుబ్బ శ్రీనివాస్ మిషన్లు పంపిణీ

వరంగల్ జిల్లా వుదయం వరంగల్ జిల్లాలోని ఐదు కుట్టు శిక్షణ కేంద్రాల్లో శిక్షణ పూర్తిచేసుకున్న నిరుపేద మహిళలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. నవంబర్ 9న కీర్తినగర్ శిక్షణ కేంద్రం మహిళలకు ఐదు మిషన్లు అందించారు. ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ ఈ మిషన్లను పంపిణీ చేశారు. డీవీఆర్ సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా అమలవుతోందని ఆయన తెలిపారు. ఉప్పల శారద నేతృత్వంలో శిక్షణ కేంద్రాలు పనిచేస్తున్నాయని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఐదు కేంద్రాల్లో శిక్షణ పొందిన మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడమే పంపిణీ ఉద్దేశమని వివరించారు. ప్రతి శిక్షణ కేంద్రానికి రెండు కుట్టు మిషన్ల చొప్పున అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. కీర్తినగర్ కేంద్రానికి ఐదు మిషన్లు అందడంతో అక్కడ శిక్షణ పొందిన మహిళలు కుట్టు పనిని ఉపాధిగా మలచుకునే అవకాశం పొందారు. మహిళలు శిక్షణను సద్వినియోగం



చేసుకుని స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదగాలని శ్రీనివాస్ సూచించారు. కార్యక్రమంలో శిక్షకులు చిప్ప సరిత, బత్తుల స్రవంతి, హిమాంబి, అల్లి అజయ్, స్వరూప, సుజాత పాల్గొన్నారు. పేద మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో దుబ్బ శ్రీనివాస్ సేవలు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

బాలరాజు కుటుంబానికి ఆజాద్ యూనియన్ ఆర్థిక సాయం



ంలో ఇటీవల
ో యూనియన్
ఱ సభ్యులను
ఈ సహాయాన్ని
న్ ప్రతినిధులు
చిత్రపటానికి
తో మాట్లాడారు.
ర్థిక సాయం
ొపారు. ఆజాద్

ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎస్.కె. అమిరోద్దిన్ వెల్లడించిన వివరాల ప్రకారం, యూనియన్ సభ్యులు ముందుగా మంచే బాలరాజు కుటుంబాన్ని కలిశారు. ఇటీవలే బాలరాజు మృతి చెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ పరిస్థితిని తెలుసుకుని సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. సహాయం అందించిన విషయాన్ని అమిరోద్దిన్ తెలిపారు. ఈ కార్యక్రమం ఖానాపురంలో జరిగింది.

గ్రామానికి చెందిన ఆజాద్ ఆటో యూనియన్ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

యూనియన్ తరపున అధ్యక్షుడు అమిరోద్దిన్ ఈ వివరాలను వెల్లడించారు. బాలరాజు కుటుంబాన్ని సందర్శించడం, చిత్రపటానికి నివాళులర్పించడం, కుటుంబ సభ్యులను పరామర్శించడం, ఆర్థిక సాయం అందించడం కార్యక్రమంలోని ప్రధాన అంశాలుగా నిలిచాయి. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపిన తర్వాతే ఆర్థిక సహాయం అందించారు. యూనియన్ సభ్యుల సమక్షంలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఆజాద్ ఆటో యూనియన్ తరపున అందించిన సాయం మొత్తం 5 వేల రూపాయలు.

సాయం పొందినది మంచే బాలరాజు కుటుంబం. కార్యక్రమానికి సంబంధించి యూనియన్ అధ్యక్షుడే సమాచారం ఇచ్చారు. నవంబర్ 9న జరిగిన ఈ సందర్భనలో యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు. బాలరాజు కుటుంబాన్ని కలసి పరామర్శించిన అనంతరం ప్రతినిధులు తిరిగి వెళ్లారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బానోతు శ్రీనునాయక్ కూడా పాల్గొన్నారు.

ఆజాద్ ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడు బానోతు శ్రీనునాయక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. యూనియన్ సభ్యులు భూక్య నాగేష్, గొడుగు నాగరాజ్, కండికొండ రాంబాబు, బీసు రాంబాబు కూడా హాజరయ్యారు.

ఖానాపురంలో నవంబర్ 9న 5 వేల సాయం

ఆజాద్ ఆటో యూనియన్ సభ్యుల పాల్గొనడంతో కార్యక్రమం పూర్తైంది.

కుటుంబ పరామర్శ

అజ్మీరా గణేష్, బోడ రవి, కీమా, గణేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నట్లు యూనియన్ అధ్యక్షుడు ఎస్.కె. అమిరోద్దిన్ తెలిపారు. మంచే బాలరాజు కుటుంబాన్ని పరామర్శించిన యూనియన్ ప్రతినిధులు సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబానికి అందిన ఆర్థిక సాయం మొత్తం 5 వేల రూపాయలు. నవంబర్ 9న ఖానాపురంలో జరిగిన కార్యక్రమంతో బాలరాజు కుటుంబానికి యూనియన్ ఆర్థిక సహాయం అందించింది.

అక్టోబర్ విప్లవ ర్యాలీ



వరంగల్ జిల్లా నర్సంపేట వుదయం వరంగల్ జిల్లా నర్సంపేటలో నవంబర్ 9న ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ జరిగింది. దోపిడీకి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను ఉధృతం చేసి సమసమాజ స్థాపనకు కృషి చేయాలని జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. అక్టోబర్ విప్లవ 109వ వార్షికోత్సవం సందర్భంగా నర్సంపేట డివిజన్ కమిటీ ర్యాలీని నిర్వహించింది. అంబేద్కర్ సెంటర్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన అంగడి సెంటర్‌లోని అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ విగ్రహం వరకు కొనసాగింది. పెద్దారపు రమేష్ మాట్లాడుతూ 1917 రష్యా అక్టోబర్ విప్లవం ప్రపంచంలోని పీడిత ప్రజలకు విముక్తి స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు. మార్క్సిజమే మానవ సమస్యలకు పరిష్కారమని ఆయన అన్నారు. సమసమాజ స్థాపన కోసం కమ్యూనిస్టు, సామాజిక శక్తులన్నీ ఐక్యంగా ప్రజా సమస్యలపై పోరాడాలని రమేష్ కోరారు. దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలను మరింత విస్తరించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. ర్యాలీలో రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, కుసుంబా బాబురావు, వంగల రాగసుధ పాల్గొన్నారు. జిల్లా, డివిజన్ నాయకులతో పాటు కార్యకర్తలు కూడా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. నర్సంపేట పట్టణంలో జరిగిన ఈ ప్రదర్శన అక్టోబర్ విప్లవ స్ఫూర్తిని ప్రజా సమస్యలపై పోరాటంతో అనుసంధానించింది. కార్యక్రమం ముగింపులో నాయకులు సమసమాజ స్థాపన లక్ష్యంగా ఐక్య ఉద్యమానికి పిలుపునిచ్చారు.

గ్రామాల్లో ఎల్‌నినో అవగాహన

ఉపాధి కూలీలకు ఆటపాటలతో ముందస్తు జాగ్రత్తల వివరణ

